

కాకినాడ ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 38.6 (శనివారం)
కనిష్ఠం : 26.0

పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల పనులను వేగంగా పూర్తి చేస్తాం : మంత్రి జనార్దన్‌రెడ్డి 7

ఆదివారం ప్రత్యేకం

నోరూరే.. ఊరగాయ!





గ్రామంలో కుటుంబాలు : 1156 - పచ్చళ్ల తయారీ కుటుంబాలు : 800



పచ్చళ్ల పల్లెటూరు నార్కెడిమిల్లి



మునగ ఆవకాయ




పచ్చిమిర్చి ఆవకాయ



చింతకాయ పచ్చడి



గోంగూర



గోదారోళ్ల పచ్చళ్లు అంటే నోరూరాల్సిందే.. ఆ టేస్టే వేరు.. ఆ టేస్టే వేరు.. ఒకసారి తిన్నారా.. వదిలిపెట్టరు.. మళ్లీ మళ్లీ నోరూరిస్తోంది.. చూసిన వెంటనే లొట్టలేస్తారు.. అందుకే 60 ఏళ్లు అవుతున్నా ఆ ఊరి పచ్చడికి నేటికీ డిమాండ్ తగ్గలేదు.. ఎన్ని కంపెనీలు వచ్చినా ఆ ఊరు ఊరగాయకు ఏ మాత్రం డిమాండ్ తగ్గలేదు.. అంతకంతకూ పెరుగుతూనే ఉంది.. ఇంటికో పచ్చళ్ల పరిశ్రమ ఉంటుందంటే అతిశయోక్తి కాదేమో.. ఊళ్లో 1156 కుటుంబాలు ఉంటే 800 కుటుంబాలకు అదే ఆధారం. ఒకసారి పచ్చళ్ల పల్లెటూరు నార్కెడిమిల్లిని చూసొద్దామా..

- ఆత్రేయపురం -ఆంధ్రజ్యోతి

ఎక్కడో మారుమూల పల్లెటూరు.. పరిసర గ్రామాల ప్రజలకు పేరు చెప్పినా అదెక్కడ అంటూ ఆలోచిస్తారు.. అయితే దేశవిదేశాల్లో మాత్రం చాలా పెద్ద ఫేమస్.. ఎందుకంటే ఆ ఊరు పచ్చళ్లకు అంత డిమాండ్.. పూతరేకులకు ఆత్రేయపురం ఫేమస్ అయితే ఊరగాయలకు నార్కెడిమిల్లి ఫేమస్.. ఆ గ్రామంలో అడుగు పెట్టగానే ఏ ఇంట చూసిన పచ్చళ్ల డ్రమ్ములు.. బస్తాల్లో ముడి సరుకు.. నోరూరించే పచ్చళ్ల సువాసనలు వెదజల్లుతుంటాయి. వశిష్ఠ గోదావరి చెంతనే ఉన్న గ్రామం పచ్చళ్లకు ఎంతో ప్రసిద్ధిగాంచింది. సుమారు ఆరు దశాబ్దాల కిందట నుంచే ఇక్కడ పచ్చళ్లు తయారు చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. ఇళ్ల వద్దే కుటీర పరిశ్రమగా స్థాపించి అన్ని రకాల పచ్చళ్లు సీజన్ వారీగా నిత్యం తయారుచేస్తూ అమ్మకాలు సాగిస్తున్నారు. ఇక్కడ తయారైన పచ్చళ్లు దేశంలో వివిధ ప్రాంతాలకు తీసుకుని వెళ్లి విక్రస్తుంటారు.

60 ఏళ్లుగా అదే వ్యాపారం..

ఆరు దశాబ్దాల కిందట పచ్చళ్ల తయారీ వెలసింది. నాడు సరదాగా ప్రారంభించిన పచ్చళ్ల వ్యాపారం నేడు ప్రతి ఇంటికీ ఉపాధిగా మారింది. ఆ ఊరులో ఏ ఇంటి ఎదుట చూసినా పచ్చళ్ల డ్రమ్ములు కనిపిస్తూనే ఉంటాయి. పచ్చళ్లలో ఎటువంటి రంగులు, రసాయనాలు లేకుండా తయారుచేయడం ప్రత్యేకత. కారం, ఉప్పు, ఇతర సామగ్రి హోల్‌సేల్‌గా కొనుగోలు చేసుకుని ఎండబెట్టి శుభ్రం చేసి ఎంతో శ్రద్ధగా నాణ్యత ప్రమాణాలతో పచ్చళ్లను తయారు చేస్తారు. అందుకే 60 ఏళ్లయినా నేటికీ నోరూరుతూనే ఉన్నాయి ఆ ఊరి పచ్చళ్లు.. తయారు చేసిన పచ్చళ్లను డ్రమ్ముల్లో నిల్వ చేసి వివిధ ప్రాంతాలకు ఎగుమతి చేస్తారు. అక్కడ వ్యాపారులు సైకిళ్లు, బైక్‌లు ద్వారా ఇంటింటికి వెళ్లి అమ్మకాలు సాగిస్తుంటారు. పట్టణ ప్రాంతాల్లో హోటల్స్‌కు కిలో రూ.150 నుంచి రూ.250 వరకు హోల్‌సేల్‌గా అందిస్తారు.



పచ్చళ్ల తయారీలో మహిళలు

- నాణ్యతకు పెట్టింది పేరు
- ఇతర రాష్ట్రాల్లో డిమాండ్
- పట్టణాలకు ఎగుమతులు
- సీజన్‌కు తగినట్టు పచ్చళ్లు
- ఆ ఊరుకు అదే ఆధారం



ఆవకాయ పచ్చడి ముక్కలు

ట్యాక్స్ మినహాయించాలి



నార్కెడిమిల్లి పచ్చళ్లను వివిధ రాష్ట్రాలకు తరలిస్తుంటాం. మధ్యలో సేల్స్ ట్యాక్స్ అధికారులు వేబిల్లులు పేరుతో ఇబ్బందులు కల్పిస్తున్నారు. సేల్స్ ట్యాక్స్ నుంచి విముక్తి కల్పించాలి.

- కొపెల్ల శ్రీరామ్, వ్యాపారి

రాయితీ రుణాలివ్వాలి..



చాలా ఏళ్లగా పచ్చళ్ల తయారీ జీవనాధారం. మాకు ముడి సరుకు కొనుగోలుకు రాయితీ రుణాలిస్తే మేమేంటో చూపిస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీ రుణాలు అందించి పరిశ్రమను ఆదుకోవాలి.

- మోటూరి షామిలి

నార్కెడిమిల్లి టూ..

నార్కెడిమిల్లిలో ఆడవాళ్లు ఏడాది పొడవునా సీజనల్ పచ్చళ్లను తయారు చేస్తుంటారు. ఆవకాయ, మావగాయ, నిమ్మకాయ, టమాటా, పండుమిర్చి, ఉసిరి, కాకరకాయ, అల్లం, చింతకాయ, దబ్బకాయ, బెల్లం ఆవకాయ, కరివేపాకు, గోంగూర, కారంపొడులను తయారు చేస్తుంటారు. మగవారంతా ఆ పచ్చళ్లను బెంగళూరు, చెన్నై, ఒడిషా, ముంబై, హైదరాబాద్, విజయవాడ, తిరుపతి, వైజాగ్, రాయలసీమ తదితర ప్రాంతాలకు ఎగుమతి చేసి విక్రస్తుంటారు. ఎన్నో ఏళ్లగా వీరికిద్దే జీవనాధారం. గ్రామంలోని మగవాళ్లంతా ఈ పచ్చళ్లతో దేశవ్యాప్తంగా వ్యాపారాలు సాగిస్తారు. పండుగలు, ఎన్నికలు, శుభకార్యాలకు మాత్రమే గ్రామాలకు వస్తారు.



పన్ను ఎగవేత దారుల ఫొటోలతో వాణిజ్య పన్నుల శాఖ విడుదల చేసిన పోస్టర్

ఆచూకీ తెలపండి!

- బోగస్ కార్డులతో వ్యాపారం
- పన్ను ఎగవేతదారులపై వాణిజ్య పన్నులశాఖ కొరడా
- పోలీసు స్టేషన్లలో కేసులు

కాకినాడ, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): బోగస్ గుర్తింపుకార్డులు (ఆధార్, పాన్) ఉపయోగించి ఆన్‌లైన్‌లో జీఎస్‌టీ రిజిస్ట్రేషన్లు పొంది బోగస్ వ్యాపారం చేసి, ప్రభుత్వానికి కట్టవలసిన పన్నులు ఎగవేసి పరారీలో ఉన్న కొందరు వ్యాపారుల జాబితాను వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ (రాష్ట్ర పన్నులు) జి.సుమతి శనివారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. ఈ పన్ను ఎగవేతదారులపై వివిధ పోలీసు స్టేషన్లలో కేసులు నమోదయ్యాయన్నారు. కాకినాడ సబ్‌డివిజన్‌లో 12 మంది వరకు ఉండగా, వీరి నుంచి రూ.23.87కోట్ల పన్ను బకాయిలు రావల్సి ఉందన్నారు. కాకినాడ సబ్ డివిజన్‌లో జగన్నాథపురానికి చెందిన అన్‌మోల్ ఎంటర్‌ప్రైజస్ రూ.44.01 లక్షలు, గ్లోబల్ ఎంటర్‌ప్రైజస్ రూ.5.29 కోట్లు, కాకినాడ సిటీకి చెందిన పెర్ల్ అండ్ క్రిస్ మెరైన్ రూ.69.49 లక్షలు, కాకినాడ పోర్టుకు చెందిన ఎస్.ఆర్ ట్రేడర్స్ రూ.51.73 లక్షలు, ఏస్ ఎంటర్‌ప్రైజస్ రూ.22.01 లక్షలు, పెద్దాపురానికి చెందిన సిద్ధి వినాయక సౌదర్శిని ట్రేడర్స్ రూ.8.44 కోట్లు, శివశక్తి ఎంటర్‌ప్రైజస్ రూ.1.40 కోట్లు, ఫూర్ ట్రేడింగ్ ప్రైవేటులిమిటెడ్ 16.3 కోట్లు, తునికి చెందిన సాత్విక్ ట్రేడర్స్ (కె.ఈ చిన్నాయిపాలెం) రూ.11.59 లక్షలు, ఎంఎస్ ట్రేడర్స్ (తుని) రూ.2.13 కోట్లు, 12 స్టోన్ బాన్‌వేస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్(తుని) రూ.2.64 కోట్లు, వన్సికా ఆగ్రో(వి.కొత్తూరు) రూ.32.42 లక్షలు పన్ను రూపంలో చెల్లించాల్సి ఉంది. వీరి సమాచారం తమకు తెలియజేయాలని ఆమె కోరారు.



మత్స్యకార వేట నిషేధ భృతి.. రూ.49.54 కోట్లు

- పరిహారం విడుదల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వనమాడి, ఎమ్మెల్సీ పద్మశ్రీ, ఇన్‌చార్జి కలెక్టర్
- 24,769 మందికి లబ్ధి

మత్స్యకారులకు సముద్ర వేట నిషేధ కాలానికి మత్స్యకార భృతి చెక్కును అందజేస్తున్న జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ రాహుల్‌మీనా, ఎమ్మెల్యే కొండబాబు

కలెక్టరేట్ (కాకినాడ), ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): మత్స్యకార సేవలో కార్యక్రమం ద్వారా జిల్లాలో 24,769 మంది అర్హులైన లబ్ధిదారుల ఖాతాలకు ఒక్కొక్కరికి 20 వేల రూపాయల చొప్పున రూ.49.54 కోట్ల సముద్ర వేట నిషేధకాల భృతిని నేరుగా వారి ఖాతాలకే జమచేయడం జరిగిందని ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ రాహుల్‌మీనా తెలిపారు. శనివారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఈనెల 15వ తేదీ నుంచి జూన్ 14 వరకు రెండు నెలల సముద్ర వేట నిషేధకాలానికి మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.20వేలు చొప్పున ఇస్తున్న భృతి పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగాళాఖాతంలో వివిధ రకాల చేపల జాతులు ఏప్రిల్ నుంచి జూన్ వరకు గల కాలంలో గుడ్లు, పిల్లలను పెట్టి సంతతివృద్ధి చేసుకునే బ్రీడింగ్ కాలమని, అందుకే ఏటా ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు రెండు నెలలపాటు ప్రభుత్వం సముద్ర చేపల వేట నిషేధాన్ని అమలు చేస్తోందన్నారు. సముద్ర వేట నిషేధ రెండు నెలల కాలంలో జీవనోపాధి కోల్పోతున్న మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచి అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, మత్స్యశాఖాధికారి కృష్ణారావు, క్షేత్రాధికారులు, మత్స్య సహకార సంఘం నాయకులు రంగారావు, మత్స్యకార సొసైటీల నాయకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



సీఎం చిత్రపటానికి పాలభిషేకం చేస్తున్న మంత్రి జనార్దన్‌రెడ్డి, వర్మ

వేట నిషేధ భృతి రూ.20 వేలకు పెంచిన సీఎంకు పాలభిషేకం

కొత్తపల్లి, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): వేట నిషేధకాలంలో మత్స్యకారులకు అందించే భృతిని రూ.10 వేల రూ.20 వేలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుని అమలుచేస్తున్న నేపథ్యంలో మంత్రి జనార్దన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్‌ఎన్ వర్మ ఆధ్వర్యంలో స్థానిక మత్స్యకారులు సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం చేసి ఆనందం వ్యక్తంచేశారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వానికి వారంతా కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆడశిశు రక్షణకు చట్టాన్ని పటిష్టంగా అమలుచేయాలి

జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ రాహుల్‌మీనా

కలెక్టరేట్ (కాకినాడ),ఏప్రిల్26 (ఆంధ్రజ్యోతి): ఆడశిశు జననాల పట్ల వివక్షను పూర్తిగా రూపుమాపేందుకు పీసీపీఎన్డీటీ చట్టాన్ని మరింత పటిష్టంగా అమలు చేయాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్ కోర్టుహాలులో పీసీపీఎన్డీటీ చట్టం అమలుపై శనివారం ఏర్పాటైన జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో అల్ట్రాసౌండ్ స్కానర్లను పిండ లింగ నిర్ధారణకు దుర్వినియోగం చేయకుండా నిరోధించేందుకు స్కానింగ్ సెంటర్లలో నిర్వహించిన రహస్య డెకాయ్ ఆపరేషన్ల గురించి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో నరసింహనాయక్, ప్రోగ్రాం ఆఫీసర్లు రమేష్, డాక్టర్ సరిత, సుబ్బరాజు, ఏపీపీ నాగబాబు, పోలీస్ అధి కారి రామచంద్రరావు పాల్గొన్నారు.

హైరిస్క్‌ప్రెగ్నెన్సీలపై జాగ్రత్త

హైరిస్క్ ప్రెగ్నెన్సీ కేసుల పట్ల మరింత నిశిత వైద్య పర్యవేక్షణ, జాగ్రత్తలను పాటించడం ద్వారా ప్రసూతి మరణాలను నివారించాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ రాహుల్‌మీనా వైద్యాధికారులను ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్‌లో శనివారం ప్రసవ సమయంలో మాతా శిశు మరణాల నివారణ కార్యాచరణపై ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఆరు నెలల కాలంలో జిల్లాలో సంభవించిన 9 మాతృ మరణాలపై విశ్లేషించి, అలాంటి అవాంఛనీయ మరణాలు పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలను ఆయన సూచించారు.




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ రాహుల్‌మీనా

జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు

కాకినాడ క్రైం, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా పోలీసులు వివిధ ప్రధాన కూడళ్లు, లాడ్జిలు, కొరియర్ సర్వీసెస్‌లలో శనివారం సాయంత్రం నుంచి విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఎస్పీ జి బిందుమాధవ్ ఆదేశాలతో నిర్వహించిన ఈ తనిఖీల్లో లాడ్జిల నిర్వాహకులు ప్రామాణిక నియమాలు అనుసరిస్తున్నారా లేదా లాడ్జిల్లో బస చేసేవారి పూర్తి వివరాలను నమోదు చేస్తున్నారా లేదా అనే దానిపై ఆరా తీశారు. లాడ్జిల్లో ఏవిధమైన అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించరాదని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు లాడ్జిలను అద్దెకు ఇస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారిని హెచ్చరించారు. అలాగే జిల్లావ్యాప్తంగా ప్రధాన రహదారుల ముఖ్య కూడళ్లలో పోలీసులు వాహన తనిఖీలను నిర్వహించి వాహన ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. అలాగే కొరియర్ సర్వీసెస్ ఏజెన్సీల్లో మాదక ద్రవ్యాలు, పేలుడు పదార్థాలులాంటివి ఏమైనా ఉన్నాయా అనే దానిపై ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా డాగ్ స్క్వాడ్ సహాయంతో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో కాకినాడ ఎస్‌డీపీవో మనీష్ దేవరాజ్‌పాటిల్, పెద్దాపురం ఎస్‌డీపీవో శ్రీహరిరాజు, సీఐలు, ఎస్‌ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అందమైనది : హోప్‌ఐలాండ్



ఐ..హోప్ ఐలాండ్!

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

ఆరేళ్లగా నిలిచిపోయిన సముద్రంలోని హోప్ ఐలాండ్ బోటు షికారు మళ్లీ మొదలుకాబోతోంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న పర్యాటకులకు అటవీశాఖ తీపికబురు అందించింది. కోరంగి అభయారణ్యం నుంచి హోప్ ఐలాండ్, కోరంగి నుంచి భైరవపాలెంలోని బ్రిటిష్ కాలం నాటి లైట్‌హౌస్‌కు రెండు వేర్వేరు రూట్లలో స్పీడ్ బోట్లు నడపాలని నిర్ణయించింది. ఇటీవల ట్రయల్ రన్ పూర్తి చేసి పర్యాటకుల కోసం బోట్లను రెండు రోజుల కిందట సిద్ధం చేసింది. రాజమహేంద్రవరం, దిండి వద్ద గోదావరిలో బోటు షికారుకు ఆదరణగా ఎక్కువగా ఉండడంతో త్వరలో కొత్తగా మరో మూడు స్పీడ్ బోట్లను కొనుగోలు చేసి తిప్పడానికి రాష్ట్ర పర్యాటకశాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది.

- సాగరంలో పర్యాటకుల సరదా
- హోప్‌ఐలాండ్, లైట్‌హౌస్ షికారు
- రోజూ నాలుగు స్పీడ్ బోట్లు
- ఒక్కో బోటులో నలుగురు
- ఒక్కొక్కరికి టిక్కెట్ రూ.2,500
- రోజంతా విహారానికి రూ.10 వేలు
- త్వరలో ఆన్‌లైన్‌లో టిక్కెట్ల బుకింగ్
- కోరంగిలో నేరుగా టిక్కెట్ల సేల్స్

సీఎం చంద్రబాబు చొరవ

సీఎం చంద్రబాబు కొన్నినెలల కిందట అధికారులతో నిర్వహించిన సమీక్షలో హోప్‌ఐలాండ్‌కు బోటు షికారును ప్రారంభించాలనే దానిపై చర్చ జరిగింది. అటు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కాకినాడ జిల్లా మంత్రిగా ఉండడం, ఎన్నికల సమయంలో హోప్‌ఐలాండ్ పర్యాటకంపై ఆయన హామీ ఇచ్చిన నేపథ్యంలో వేగంగా దీన్ని ప్రారంభించాలని అధికారులకు సీఎం సూచించారు. దీంతో రూ.2 కోట్లతో కొత్త బోటు కొనుగోలు చేయాలని అధికారులు భావించినా ఆచరణలోకి రాలేదు. కొన్ని వారాల కిందట ప్రభుత్వం అటవీశాఖను రంగంలోకి దించడంతో హోప్ ఐలాండ్‌కు బోటు షికారును ప్రారంభించడానికి ఏర్పాట్లు పూర్తిచేసింది. తన వద్ద ఉన్న నాలుగు స్పీడ్ బోట్లకు ఇటీవల కొత్తగా ఇంజన్లను కొనుగోలు చేసి సిద్ధం చేసింది. ఇటీవల ట్రయిల్‌రన్ పూర్తి చేసి సర్వీసులు నడపానికి సిద్ధమైంది.

గోదావరిలో హాయ్‌హాయ్..

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం, కోనసీమ జిల్లాలోని దిండిలో పర్యాటకశాఖ ఎప్పటి నుంచో గోదావరిలో బోటు షికారు నిర్వహిస్తోంది. ఘాట్‌ల నుంచి ఇరవై నిమిషాలపాటు స్పీడ్ బోట్‌ల్లో పర్యాటకులను తిప్పుతున్నారు. ప్రస్తుతం రాజమహేంద్రవరంలో పర్యాటక శాఖ, ప్రైవేటువి కలిపి మూడు, దిండిలో ఒకటి ఉన్నాయి. వీటికి పర్యాటకుల నుంచి ఆదరణ అధికంగా ఉంటోంది. ఆదివారం, ఇతర సెలవు రోజుల్లో రోజుకు 700 మంది వరకు గోదావరిలో విహరిస్తున్నారు. పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో మరో మూడు స్పీడ్ బోట్లు కొనుగోలుకు పర్యాటక శాఖ నిర్ణయించింది. వీటిని రెండు రాజమహేంద్రవరం, ఒకటి దిండిలో తిప్పాలని భావిస్తోంది. ఒక్కో బోటు రూ.14 లక్షల ఖరీదు ఉంటుంది.

ఆరేళ్ల కిందట నిలిపివేత..

2019 సెప్టెంబర్‌లో గోదావరిలో కచ్చులూరు వద్ద బోటు ప్రమాదం నేపథ్యంలో గత వైసీపీ ప్రభుత్వం హోప్ ఐలాండ్‌కు బోటు షికారును నిలిపివేసింది. పర్యాటకుల నుంచి ఒత్తిడి పెరగడంతో 2023లో హోప్ ఐలాండ్‌కు బోటు షికారు ప్రారంభించడానికి ఏపీటీడీసీ ప్రయత్నించింది. పాత బోటు మేజువాణిని తిరిగి ప్రారంభించడానికి సిద్ధపడింది. కానీ సముద్రంలో ప్రయాణించడానికి కావాల్సిన ఫిట్‌నెస్ లేకపోవడంతో బోటుకు కాకినాడ పోర్టు లెసెన్సు తిరస్కరించింది. కొత్త బోటు కొనాలనుకున్నా గత వైసీపీ సర్కారు పర్యాటకశాఖకు అనుమతివ్వలేదు. ప్రైవేటు పార్టీల ద్వారా 50 సీట్లతో బోటు షికారు ప్రారంభించడానికి ప్రైవేటు ఏజన్సీల నుంచి బిడ్లు ఆహ్వానించినా కార్యరూపం దాల్చలేదు.

కళ్లను కట్టిపడేస్తాయి..

కాకినాడ అంటే పర్యాటకులకు ఠక్కున గుర్తొచ్చేది హోప్ ఐలాండ్. సుమారు 200 ఏళ్ల కిందట సముద్రం మధ్యలో 16 కిలోమీటర్ల మేర సహజసిద్ధంగా ఏర్పడ్డ ఈ ద్వీపం కాకినాడను రక్షణ కవచంలా కాపాడుతోంది. ఈ ఐలాండ్ పర్యాటకులకు పంచే ఆనందం అంతా ఇంతా కాదు. దీన్ని చూడ్డానికి రెండు కళ్లూ చాలవు.అందుకే దూరప్రాంతాల నుంచీ వచ్చి పర్యాటకులు వాలిపోతారు. చుట్టూ నీలిసముద్రం.. నీటిపై తేలియాడుతూ కట్టిపడేసే మడ అడవులు ప్రకృతి ప్రియులకు మాటల్లో వర్ణించలేని అనుభూతి అందిస్తాయి.

టిక్కెట్ ధర రూ.2500

కోరంగి అభయారణ్యం నుంచి బయలుదేరే బోట్లు హోప్ ఐలాండ్‌కు ఒకరూట్, కోరంగి నుంచి భైరవపాలెంలోని బ్రిటిష్‌కాలం నాటి లైట్‌హౌస్ వద్దకు మరో రూట్ చొప్పున రోజు నాలుగు స్పీడ్‌బోట్లు నడవనున్నాయి. వాస్తవానికి చొల్లంగి వద్ద అభయారణ్యం నుంచి హోప్ ఐలాండ్‌కు బోట్లలో మూడు గంటలు పడుతుంది. స్పీడ్‌బోట్‌లో గంటన్నరలో వెళ్లవచ్చు.అటు బ్రిటిష్‌కాలంలో కోరంగికి నౌకలు రావడం కోసం భైరవపాలెంలో నిర్మించిన లైట్‌హౌస్ చూడ్డానికి ఎందరో ఇష్టపడతారు. ఈ రెండు మార్గాల్లో సముద్రంలో షికారుకు వెళ్లే పర్యాటకులకు టిక్కెట్ ఒక్కరికి రూ.2,500 చొప్పున నిర్ణయించారు. నలుగురు ప్రయాణించే ఈ స్పీడ్‌బోట్ ఒకసారి హోప్ ఐలాండ్, లైట్‌హౌస్‌కు వెళ్లి రావడానికి డీజిల్ రూ.6 వేలు అవుతుందని అధికారులు చెబుతున్నారు. అందుకే టికెట్ ధర రూ.2,500 చొప్పున నిర్ణయించామని తెలిపారు. ఈ స్పీడ్ బోట్‌లో సముద్రంలో నచ్చినచోటకు వెళ్లి రావడానికి రూ.10 వేలకు అద్దెకు ఇవ్వాలని అటవీశాఖ నిర్ణయించింది. పర్యాటకులే సొంతంగా డీజిల్ కొట్టించుకోవాలి. హోప్ ఐలాండ్ షికారుకు ఆన్‌లైన్‌లో టిక్కెట్లు బుక్ చేసుకునేలా ఏర్పాట్లు పూర్తయ్యాయి. కోరంగి వద్ద ఆదివారం నుంచి టిక్కెట్లు విక్రయిస్తారు.



షికారు..

ఉమ్మడి జిల్లాలో పెరుగుతున్న కార్ల అమ్మకాలు

ఖరీదైన కార్లకు యమా డిమాండ్

కొత్త మోడళ్లపై పెరుగుతున్న మోజు







(కాకినాడ కార్పొరేషన్-ఆంధ్రజ్యోతి)

కారులో షికారుకెళ్తే చాలా సౌకర్యంగా ఉంటుంది. ఇదివరకు కారు ఒక విలాసం. తర్వాత అవసరంగా మారింది. తర్వాత కారు ఉండడం సాధారణమైపోయింది. దాంతో ఏ బ్రాండ్ కారు వాడుతున్నారనేది ఒక హోదాగా మారింది. ఇప్పుడు ట్రెండ్ ఇదే. కారు ఉందా లేదా అనేది కాకుండా ఏ మోడల్ కారు వాడుతున్నారంటూ మాట్లాడుకునే రోజులు నడుస్తున్నాయి. ఇటీవల కాలంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కార్ల అమ్మకాలు విపరీతంగా పెరుగుతున్నాయి. దీనికి పైన చెప్పినవే కారణాలు కాదు.. యువతలో పెరుగుతున్న ఆసక్తి, వ్యాపారుల్లో పెరుగుతున్న మోజు, రాజకీయాల్లో ఉన్న ఆర్థికశక్తి, ప్రపంచంతో పెరుగుతున్న కనెక్టివిటీ, విలాసవంతమైన జీవితానికి భారతీయులు పడుతున్న ఆశ.. సంఘంలో గొప్పగా కనిపించాలనే అత్యాశ.. వంటి కారణాలూ కార్ల కొనుగోలుపైనా ప్రభావం చూపిస్తున్నాయి. దీంతోపాటు వృత్తిపరమైన వ్యాపారపరమైన అవసరాలకు కారు కచ్చితంగా కావాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కార్లు కొనుగోళ్ల, అమ్మకాలు విపరీతంగా పెరిగాయి. లగ్జరీ కార్ల వినియోగంలోనూ మన ప్రాంతం దూసు కెళ్తోంది. అత్యాధునిక మోడల్ ఏదొచ్చినా కొనుగోలు చేయడానికి వాహన ప్రియులు సిద్ధంగా ఉంటున్నారు. ఏ కంపెనీ? ఏ సిరీస్? ఖరీదు ఎంత? భద్రత చర్యలు ఏంటి? ఇలా అనేక కోణాల్లో వాహనదారులు ఆరా తీస్తున్నారు. నచ్చితే లక్షలు దాటి కోట్ల వరకు విలువ చేసే కారైనా ఇట్టే కొనేస్తున్నారు. మహా నగరాల్లో విలాసవంతమైన కనిపించే కార్లు ఇప్పుడు మన ప్రాంతంలోనూ తరచు కనిపిస్తున్నాయి. ఈ తరహా విలాసవంతమైన వాహనాల అమ్మకాలు భారీగా పెరుగుతున్నాయి. కనీసం రూ.10 లక్షలు మొదలుకొని కోట్ల విలువచేసే కార్లు అమ్ముడుపోతున్నాయి.

ఉమ్మడి జిల్లాలో కార్ల కొనుగోళ్లు..

సంవత్సరం	అమ్మకాలు
2018	3198
2019	2749
2020	2316
2021	3350
2022	3194
2023	3540
2024	2980
2025 ఏప్రిల్ 26వరకు	939

ఇవన్నీ కొత్త కార్ల కొనుగోలుకు సంబంధించిన గణాంకాలు. ఈ గణాంకాల్లో 2024లో కొంత మేర కార్ల కొనుగోళ్లు తగ్గినా ఈ ఏడాది అత్యధికంగా కొత్త కార్ల కొనుగోళ్లు జరుగుతాయని రవాణా శాఖ అంచనా వేస్తోంది. దీనికితోడు పాత కార్ల అమ్మకాలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. మధ్య తరగతి వర్గంతోపాటు ఉద్యోగ వర్గం ప్రధానంగా కార్లను కొనుగోలు చేస్తుండడంతో ఆ మేరకు ఆయా అమ్మకాలు జరుగుతున్నాయని ఆ శాఖ అధికారులు తెలిపారు.

ఏఏ ధరల్లో ఎన్ని కార్లు కొనుగోలు చేశారు..

సంవత్సరం	10 లక్షల్లోపు	20 లక్షలు	30 లక్షలు	30 లక్షలకుపైగా
2022	966	690	99	20
2023	1652	1204	205	70
2024	1321	1065	203	64
2025 ఏప్రిల్ 26	466	370	62	41

లైఫ్ ట్యాక్స్‌తో భారీ ఆదాయం..

ఖరీదైన వాహనాలతో వచ్చే లైఫ్ ట్యాక్స్‌తోను రవాణాశాఖకు భారీ స్థాయిలో ఆదాయం సమకూరుతోంది. రూ.20 లక్షలు ఆపై విలువజేసే కార్లు 18 శాతం లైఫ్‌ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. బిజినెస్, పొలిటికల్ రంగాల ప్రముఖులు ఇతరులకు భిన్నంగా ఉండాలనే కాన్సెప్ట్, అందులో ఉండే భద్రతాపరమైన అంశాలతో ఎక్కువగా ఖరీదైన కార్లను కొనేందుకు ఆసక్తి చూపుతున్నారు. రియల్ ఎస్టేట్, ఇతర కంపెనీల పేరుపై కూడా ఖరీదైన వాహనాలను కొనుగోలు చేస్తున్నారు.



లగ్జరీ కార్లకు ఆదరణ పెరిగింది



విలాసవంతమైన కార్లకు డిమాండ్ పెరిగింది. చాలామంది డబ్బులు ఎంతైనా వెచ్చించి నచ్చిన కార్లను కొనుగోలు చేస్తున్నారు. ముఖ్యంగా కంపెనీలు తమ వాహనాల్లో భద్రతాపరమైన ఫీచర్లను విభిన్న రకాలుగా అందుబాటులోకి తీసుకొస్తున్నాయి. ప్రమాదం జరిగినా తప్పించుకునే రక్షణ కల్పించే భద్రత వ్యవస్థ ఉన్న వాహనాలకు ఎన్ని కోట్లు అయినా వెచ్చిస్తున్నారు.

- శ్రీధర్, డీటీసీ, కాకినాడ జిల్లా

బండెనక బండి కట్టి...



ఈ చిత్రాన్ని చూస్తుంటే బండెనక బండి కట్టి అనే సినిమా పాట గుర్తుకొస్తోంది కదూ... కొన్ని ప్రాంతాల్లో పంట పొలాల నుంచి ధాన్యాన్ని తీసుకువచ్చేందుకు సరైన మార్గాలు, పుంతరోడ్లు లేకపోవడంతో ధాన్యం తరలించాలంటే ఎడ్ల బండ్లే ఆధారం. శనివారం కాకినాడ జిల్లా గొల్లప్రోలు, సీతానగరం పొలాల నుంచి ధాన్యాన్ని ఇలా ఎడ్ల బళ్లపై తరలిస్తుండగా 'ఆంధ్రజ్యోతి' క్లిక్ మనిపించింది. **-గొల్లప్రోలు (ఆంధ్రజ్యోతి)**

రావి ఆకులా...



కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో శనివారం వింత కీటకం దర్శనమిచ్చింది. రావి ఆకు మాదిరిగా ఉన్న ఇది గొల్లభామలా సంచరించింది. దీనిని పలువురు ఆసక్తిగా తిలకించారు.

- ప్రత్తిపాడు (ఆంధ్రజ్యోతి)

మామిడికి ఆర్గానిక్ కవర్ల రక్షణ



మధుర ఫలం మామిడి చెట్ల రక్షణకు రైతులు వినూత్నంగా ఆలోచించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం రైతులు మామిడి కాయలు, పండ్లకు చీడపీడలు ఆశించకుండా వాటి చుట్టూ ఆర్గానిక్ కడుతున్నారు. బెంగళూరు నుంచి రూ.6వేలు విలువైన 3వేల కవర్లు కలిగిన ప్యాకెట్లను తెప్పించి వినియోగిస్తున్నారు. ఇవి మంచి ఫలితాలు ఇస్తున్నాయని ధర్మవరానికి చెందిన మామిడి రైతులు కొనగాల గోపి, వీరబాబు తెలిపారు.

- ప్రత్తిపాడు (ఆంధ్రజ్యోతి)

భక్తవత్సల గోవిందా.. గోవింద

● వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తజనం ● స్వామివారి ఆదాయం రూ.56.53 లక్షలు





వాడపల్లి వెంకన్న ఆలయంలో ప్రదక్షిణలు చేస్తున్న భక్తులు

ఆత్రేయపురం, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తజనం పోటెత్తారు. వేకువజామునే స్వామివారికి సుప్రభాతసేవ, నీరాజన మంత్రపుష్పం, ఐశ్వర్యలక్ష్మీహోమం, బాలభోగం తదితర కార్యక్రమాలను, శాస్త్రోక్తంగా నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలకరించారు. వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారి తిరువీధులలో ఏడు ప్రదక్షణలు నిర్వహించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భారీ క్యూలైన్లలో స్వామివారిని దర్శించుకున్న భక్తులు తులాభారాలు, కానుకలు సమర్పించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. అనంతరం రాత్రి వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. వివిధ సేవలద్వారా స్వామి వారి ఒక్కరోజు ఆదాయం రూ.56.53లక్షలు లభించినట్లు ఉపకమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.

రసాయనాలతో పండ్లను మాగబెట్టి విక్రయిస్తే కఠిన చర్యలు


●తూర్పుగోదావరిజిల్లా జేసీ చిన్నరాముడు



సదస్సులో మాట్లాడుతున్న జేసీ చిన్నరాముడు

రాజమహేంద్రవరం అర్బన్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): పండ్లను రసాయనాలతో మాగబెట్టి విక్రయిస్తే అటువంటి వారిపై కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్నరాముడు హెచ్చరించారు. శనివారం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని మార్కెట్‌యార్డు సమీపంలో రైతులు, వినియోగదారులు, వ్యాపారస్తులతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ సహజసిద్ధంగా పండ్లను మాగబెడితే ప్రజల ఆరోగ్యానికి హాని కలగదని, దీనిపై రైతులు, వ్యాపారస్తులు ఆలోచన చేయాలని అన్నారు. కృత్రిమంగా కాల్షియం కార్బైడ్ వంటి హానికర రసాయనాలతో పండ్లను మాగబెట్టడంవల్ల ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయన్నారు. ఇలాంటి పండ్లు తినడంవల్ల శ్వాసకోశ వ్యాధులు, గుండెజబ్బులు, జీర్ణ సంబంధ సమస్యలు వస్తాయని అన్నారు. ప్రజలందరూ ఈ విషయాన్ని అవగాహన చేసుకోవాలని, ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఎంచుకోవాలని కోరారు. కృత్రిమ పద్ధతుల్లో పండ్లను మాగబెట్టే వారికి 6 నెలల జైలు, రూ.5 లక్షలు జరిమానా విధిస్తామన్నారు. జిల్లా ఆహారభద్రత అధికారి రుక్కయ్య మాట్లాడుతూ కృత్రిమంగా రసాయనాలతో పండ్లను మాగబెడితే వారి వ్యాపార లైసెన్సులను రద్దు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సునీల్‌వినయ్, జిల్లా ఉద్యాన అధికారి బి.సుజాతకుమారి, ఎంవీఐ సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి డెల్టా కాలువలు మూసివేత



ధవళేశ్వరం, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి):రబీ అనంతరం ఖరీఫ్ నాటికి పంట కాలువలను సిద్ధం చేయడానికి కాల్వలపై ఉన్న లాకులు, షట్టర్‌లు వంటి వాటికి మరమ్మతులు చేయడానికి వీలుగా డెల్టా కాలువలను నేటి నుంచి మూసివేసి జూన్‌లో ఖరీఫ్‌కు నీటిని విడుదల చేయనున్నారు. ఆదివారం ఉదయం నుంచి డెల్టా కాలువల నీటి విడుదలను క్రమంగా తగ్గిస్తూ సాయంత్రానికి హెడ్ స్లూయిస్‌ల గేట్లను పూర్తిగా దించివేసి నీటి విడుదలను నిలిపివేయనున్నారు. ప్రస్తుతం తూర్పుడెల్టాకు 300 క్యూసెక్కులు, మధ్యడెల్టాకు 700క్యూసెక్కులు, పశ్చిమడెల్టాకు 3వేల క్యూసెక్కులు విడుదలవుతున్నాయి.

శృంగారవల్లభస్వామికి నీరా'జనం'



పెద్దాపురం, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం తొలి తిరుపతి క్షేత్రానికి శనివారం భక్తులు పోటెత్తారు. శ్రీదేవి, భూదేవి సమేత శృంగారవల్లభస్వామిని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారికి నిత్య కైంకర్యాలను అర్చకస్వాములు అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నా రాయణాచార్యులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సుమారు 15వేల మంది దర్శించు కోగా ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ.2.32, 590, అన్నదాన విరాళాల ద్వారా రూ.58,073, కేశఖండన ద్వారా రూ.9,360, తులాభారాల ద్వారా రూ.700, లడ్డూ ప్రసా దం ద్వారా రూ.22,395.. మొత్తం రూ.3,23, 118 ఆదాయం వచ్చిందని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేయగా నాలుగువేల మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

కొంగొత్త ఆవిష్కరణలకు వేదికగా ఇన్నోవేషన్ హబ్

● జేఎన్‌టీయూకేలో క్వాంటమ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సదస్సు

● ఏపీ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ మధుమూర్తి



జ్యోతిప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభిస్తున్న ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్ మధుమూర్తి

కాకినాడ (సర్పవరంజంక్షన్), ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): అమరావతిని క్వాంటమ్ వ్యాలీగా తీర్చిదిద్దడం, కొంగొత్త ఆవిష్కరణలకు వేదికగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు, రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించినట్లు ఏపీ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. కె.మధుమూర్తి పేర్కొన్నారు. శనివారం కాకినాడ జేఎన్‌టీయూ ప్రాంగణంలోని అలూమ్ని ఆడిటోరియంలో యూసీఈకే కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ) విభాగం ఆధ్వర్యంలో క్వాంటమ్ ఎకోసిస్టమ్స్ టెక్నాలజీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (క్యూఇటీసీఐ), నేషనల్ క్వాంటమ్ మిషన్ (ఎన్‌క్యూఎం)ల సంయుక్త సహకారంతో రెండురోజుల పాటు జరిగే అవగాహన సదస్సును క్యూఇటీసీఐ ఫౌండర్, సీఈవో రీనా దయాల్, వీసీ ప్రొఫెసర్ సీఎస్ఆర్‌కే పప్రసాద్‌లతో కలసి జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ అమరావతి కేంద్రంగా ఏర్పాటైన రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌కు రాష్ట్రంలోగల అనంతపురం, తిరుపతి, విజయవాడ, రాజమహేంద్రవరం, విశాఖపట్నం నగరాల్లో ప్రముఖ పరిశ్రమలు స్పోక్స్ హబ్‌కు వ్యవహరిస్తాయన్నారు. క్వాంటమ్ అల్గారిథమ్‌వల్ల ట్రేడింగ్ స్ట్రాటజీలు, రిస్క్ అసెస్‌మెంట్, పోర్ట్ ఫోలియో మేనేజ్‌మెంట్‌ను ఆప్టిమైజ్ చేయ డం ద్వారా మార్కెట్లలో గణనీయమైన ప్రయోజనం లభిస్తుందన్నారు. వాతావరణ నమూనాలను మెరుగుపరచడంతో పాటూ వాతావరణమార్పులను బట్టి మెరుగైన ఉపశమన, అనుసరణ వ్యూహాల అభివృద్ధి సహాయపడటంతో పాటూ ఇతర రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులతో భవిష్యత్‌కు మరింత మెరుగుపడుతుందన్నారు. ఎన్ఈపీ 2020కు అనుగుణంగా సాంప్రదాయ డిగ్రీ కోర్సులను ప్రొఫెషనల్ కోర్సులుగా రూపకల్పనచేసి క్వాంటమ్ కంప్యూటరింగ్, ఏఐ అండ్‌ఎంఎల్ పాఠ్యాంశాలు ఉండేలా నూతన పాఠ్యప్రణాళిక రూపకల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. క్యూఇటీసీఐ ఫౌండర్, సీఈ వో రీనాదయాల్ మాట్లాడుతూ ఈ సదస్సు ద్వారా క్వాంటమ్ టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా వాస్తవ ప్రపంచంలో ముందున్న అవకాశాలపై నిపుణులు అవగాహన కల్పించడంతో పాటూ అనుభవాలను పంచుకుంటారన్నారు. పర్యావరణ వ్యవస్థకు మద్దతుగా క్వాంటమ్ ఎకో సిస్టమ్స్ టెక్నాలజీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పని చేస్తుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యాలను పెంచవచ్చన్నారు. జేఎన్‌టీయూకే వీసీ ప్రొఫెసర్ సీఎస్ఆర్‌కే ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక సాంకేతికత కాలంలో క్వాంటమ్ సైన్స్ అండ్ టెక్నాలజీ రంగం అద్భుతమైన పురోగతి సాధిస్తోందన్నారు. దేశాన్ని క్వాంటమ్ టెక్నాలజీ, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో ముందంజలో ఉంచేందుకు ఉపయోడపడుతుందన్నారు. ఔషధ ఆవిష్కరణ, అంతరిక్ష పరిశోధన, బ్యాంకింగ్ భద్రత, సుస్థిరాభివృద్ధిలకు దోహదపడుతుందన్నారు. రతన్‌టాటా హబ్ ద్వారా రాబోయే ఐదేళ్లలో 20 వేల స్టార్టప్‌లు ఏర్పాటయ్యేలా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, తద్వారా లక్ష మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయనారు. ఈ సందర్భంగా రిసోర్సు పర్సన్లు డాక్టర్ జేబీవీ రెడ్డి, డాక్టర్ సుందర్ బాలకృష్ణ, శంతనుశర్మ, జి.శ్యామ్‌సుందర్, సంతోష్‌కుమార్, డాక్టర్ అనిందిత బెనర్జీలు పవర్‌పాయింట్‌ప్రజెంటేషన్ ద్వారా అవకాహన కల్పించారు. కార్యక్రమంలో యూసీఈకె ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.మోహనరావు, ఐక్యూఏసీ ఇన్‌చార్జి డైరెక్టర్ ఎంహెచ్ఎం కృష్ణప్రసాద్, సీఎస్ఈ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఎల్.సుమలత, రెక్టార్ కేవీరమణ, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ వీ.రవీంద్రనాథ్, ఓఎస్ డీ ప్రొఫెసర్ కోటేశ్వరరావు, పలు విభాగాధిపతులు, జేఎన్‌టీయూకె, అనుబంధ కళాశాలలు, పలు రాష్ట్రాలలోని ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.



తైలాభిషేకాలకు బారులుతీరిన వేలాది మంది భక్తులు

శనిత్రయోదశికి పోటెత్తిన భక్తులు

● స్వామివారి ఒక్కరోజు ఆదాయం రూ.24.41లక్షలు

కొత్తపేట, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి):మందపల్లి శనేశ్వర(మందేశ్వర)స్వామివారి ఆలయానికి శనివారం తనిత్రయోదశి సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. వేకువజాము నుంచే స్వామివారి సర్వదర్శనాలకు, తైలాభిషేకాలకు క్యూ కట్టారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ సేవల ద్వారా స్వామివారికి రూ.24,41,386 ఒక్క రోజు ఆదాయం వచ్చినట్లు ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.

రేపు డీఎస్సీ 2025 ఆన్‌లైన్ శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

రాజమహేంద్రవరంసిటీ, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రానికి చెందిన కాపు అభ్యర్థులు (కాపు, బలిజ, తెలగ, ఒంటరి)లు డీఎస్సీ 2025 యస్‌జీటీ, స్కూల్ అసిస్టెంట్లు కోసం ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమానికి ఆన్‌లైన్‌లో ఈనెల 28వ తేదిలోపు దరఖాస్తులు చేసుకోవాలని బీసీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకుడు ఏ.శ్రీనివాసరావు తెలిపారు. ఈమేరకు శనివారం ఒకప్రకటన విడుదలచేశారు. ఆన్‌లైన్ దరఖాస్తులు ఈనెల 25 నుంచి స్వీకరిస్తున్నారని తెలిపారు. హెచ్‌టిటిపిఎస్://ఎండిఎఫ్‌సి.ఏపిసిఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేయాలని తెలిపారు. అర్హతగల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈనెల 28తో గడువు ముగుస్తుందని ఆయన తెలిపారు.

పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల
పనులను వేగంగా పూర్తి చేస్తాం

- రూ.1061 కోట్లతో గుంతల రహితంగా రాష్ట్రంలో రహదారులు
- ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి
- కాకినాడ జిల్లాలో పలుచోట్ల పర్యటన


కాకినాడ గేట్‌వే పోర్టు వద్ద అధికారులతో మాట్లాడుతున్న మంత్రి జనార్దన్‌రెడ్డి

కాకినాడ, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయిస్తామని ఆర్అండ్‌బీ, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖల మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన కాకినాడ జిల్లాలో పర్యటించారు. ముందుగా మారిటైమ్ బోర్డు సీఈవో ప్రవీణ్‌ఆదిత్య, పోర్టు అధికారులు, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, జడ్పీ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్‌లతో కలిసి తొండంగి మండలం పెరుమాళ్లపురం వద్ద అరబిందో ఇన్‌ఫ్రా ఆధ్వర్యంలో జరుగుతున్న కాకినాడ గేట్‌వే పోర్టు పనులను, అనంతరం ఉప్పాడ తీరంలో ఫిషింగ్ హార్బర్ పనులను, కాకినాడ యాంకరేజ్ పోర్టులోని బార్జిల్లోకి లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కాకినాడ పోర్టులో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసేందుకు వచ్చామన్నారు. కాకినాడ గేట్‌వే పోర్టు లిమిటెడ్ 2018లో ఎంవోయూ చేసుకుందని, ఈ ప్రాజెక్టు ద్వారా మూడు బెర్తుల నిర్మాణం పూర్తి చేశామన్నారు. వీటిలో ఒక బెర్త్‌ను బొగ్గు కోసం, రెండు బెర్తుల ద్వారా ఇతర అవసరాలు తీర్చుకుంటున్నారని తెలిపారు.

పోర్టు పనుల పూర్తికి చర్యలు

2022లో ఈ ప్రాజెక్టు ప్రారంభం కాగా ఇప్పటివరకు 16 మిలియన్ మెట్రిక్ టన్నుల ఎగుమతులు చేస్తున్నారన్నారు. 2026 నాటికి ఈ పోర్టు అభివృద్ధి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ పోర్టులో అరబిందో ఇన్‌ఫ్రా 74 శాతం వాటా, జీఎంఆర్ 26 శాతం వాటా ఉందని, ప్రభుత్వ రెవెన్యూ షేర్ వాటా 2.7 శాతమని తెలిపారు. ఈ మొత్తం ప్రాజెక్టు విలువ రూ.2, 621 కోట్లు అని, ఇప్పటికే 28 శాతం పనులు పూర్తి చేశారన్నారు. మిగిలిన పనులు 2026 నాటికి పూర్తి చేయాలని ఒప్పందం ఉందన్నారు. కాకినాడ యాంకరేజ్ పోర్టులో హ్యాండ్లింగ్ సామర్థ్యం 4 ఎంఎంటీగా ఉందని, గతేడాది 3.88 ఎం ఎంటీ బియ్యం ఎగుమతులు జరిగాయన్నారు. 2023-24 సంవత్సరానికి ఈ పోర్టు ద్వారా రూ. 61కోట్లు ఆదాయం వస్తే నేడు మరో రూ.7 కోట్లు పెరిగిందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.68 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ సూచనల మేరకు రూ.1061 కోట్లతో గుంతల రహితంగా రహదారులను రాష్ట్రంలో తీర్చిదిద్దామన్నారు. మిగిలిన రోడ్లకు సంబంధించి పీపీపీ మోడల్ కింద అభివృద్ధి చేస్తామని తెలిపారు. మంత్రి పర్యటనలో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, మారిటైం బోర్డు సీఈవో ప్రవీణ్ ఆదిత్య, చైర్మన్ దామచర్ల సత్య, మారిటైమ్‌బోర్డు సీఈ జీవీ రాఘవరావు పాల్గొన్నారు.

ఐదు నెలల్లో ఉప్పాడ హార్బర్ నిర్మాణం


ఉప్పాడ హార్బర్ డిజైన్‌ను పరిశీలిస్తున్న మంత్రి

కొత్తపల్లి, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ నిర్మాణాన్ని ఐదు నెలల్లో పూర్తి చేసి చేసి మత్స్యకారులకు అంకితం చేస్తామని మంత్రి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పాడ- అమీనబాద్ మధ్యలో నిర్మాణంలో ఉన్న ఫిషింగ్ హార్బర్‌లో అభివృద్ధి పనులను శనివారం ఆయన పరిశీలించారు. వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మంత్రికి టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, కూటమి నేతలు ఘన స్వాగతం పలికారు. వేట నిషేధ సమయంలో మత్స్య కారులకు రూ.20 వేలు పరిహారం చెల్లిస్తామన్న ఎన్నికల హామీని ముఖ్య మంత్రి నెరవేర్చడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్, జనసేన వైద్య విభాగం ప్రతినిధి డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్, టీడీపీ కొత్తపల్లి మండలాధ్యక్షుడు అనిశెట్టి సత్యానందరెడ్డి, దాసరి అర్జున్ ఉన్నారు.

తారస్థాయికి...
కాకినాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ వివాదం

గుంపులుగా చేరి తోపులాటలు


కాకినాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద సభ్యుల మధ్య వాగ్వాదం

కాకినాడ సిటీ, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): కాకినాడ లారీ ఓనర్స్ అసోసియేషన్‌లో తలెత్తిన వివాదం తారస్థాయికి చేరింది. దీంతో శనివారం లారీ యార్డుకు పెద్ద సంఖ్యలో సభ్యులు చేరుకుని వాగ్వివాదానికి దిగారు. గుంపులుగా చేరి తోపులాటలకు దిగడంతో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజీనామా చేసి చాంబర్ నుంచి వెళ్లిపోవాలని నినాదాలతో హోరెత్తించారు. పెద్ద సంఖ్యలో సభ్యులు బైఠాయించడంతో పోలీసులు అక్కడకు చేరుకుని గుంపులను చెదరగొట్టి చాంబర్‌లో ప్రెసిడెంట్‌కు భద్రత కల్పించారు. స్టీరింగ్ కమిటీ సభ్యులు నక్కా గీతాప్రసాద్, అడదాకుల రామకృష్ణయాదవ్, పైల శంకరరావు మీడియా తో మాట్లాడుతూ 6 దశాబ్దాల లారీ అసోసియే షన్ చరిత్రలో ప్రస్తుత కార్యవర్గం విధానాలతో పోర్టులో లారీలకు కిరాయి లేకుండా పోయిందన్నారు. ఈ కార్యవర్గం మీద విశ్వాసం లేదని మెజారిటీ సభ్యులు ముక్తకంఠంతో నినాదాలు చేస్తున్నారన్నారు. ఇప్పటికే కార్యవర్గంలోని ఇద్దరు వైస్ ప్రెసిడెంట్లు, సెక్రటరీ, ట్రెజరర్ రాజీనామా చేశారన్నారు. కార్యవర్గం లేకుండా అసోసియేషన్‌ను తానే నడుపుతానని ప్రెసిడెంట్ వాదించడం సరికాదన్నారు. దానిని సవరించు కుని సంఘ సభ్యుల ఆమోదంతో ప్రెసిడెంట్ అయితే తమకు అభ్యంతరం లేదన్నారు. 2014 నుంచి ఎమ్మెల్యేల సూచన మేరకు తమకు ఉపయోగపడే అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకుంటామన్నారు. అసోసియేషన్‌లో పరిస్థితులను ప్రస్తుత ఎమ్మెల్యేకు అనేక పర్యాయాలు చెప్పినా పట్టించుకోలేదని, తమను కాదనుకుంటు న్నారో ఏమిటో తెలియట్లేదన్నారు. వన్‌టౌన్, పోర్టు పోలీస్ స్టేషన్ సీఐలు తమ సిబ్బందితో వచ్చి పరిస్థితిని చక్కదిద్దారు. దీంతో చాంబర్ నుంచి బయటకు వచ్చిన ప్రెసిడెంట్ దాసరి శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిస్థితిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని, ఆయన చెప్పిన విధంగా నడుచుకుంటామని చెప్పి యార్డు నుంచి వెళ్లిపోయారు. పోలీసులు వెళ్లిన అనంతరం స్టీరింగ్ కమిటీ సభ్యులు లారీల కిరాయి సీరియల్ కొనసాగించారు.

ఉపాధి కూలీల ఆటోను ఢీకొన్న ట్రాక్టర్

తొమ్మిదిమందికి గాయాలు


రాజమహేంద్రవరంలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే తనయుడు సంజీవ్

కొత్తపేట, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): శనివారం తెల్లవారుజామున ఉపాధి కూలీలతో వెళ్తున్న ఆటోను ట్రాక్టర్ ఢీకొనడంతో తొమ్మిది మంది గాయపడ్డారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం చప్పిడివారిపాలానికి చెందిన గుబ్బల నాగలక్ష్మి, కుడుపూడి నాగమణి, ఇళ్ళ వెంకటలక్ష్మి, చప్పిడి గౌరి లక్ష్మి, పితాని సత్యవతి, చప్పిడి ధనమ్మ, మట్టపర్తి నాగలక్ష్మి, గుబ్బల లక్ష్మిలు ఉపాధి పని నిమిత్తం చప్పిడివారిపాలెం నుంచి అవిడి సత్తెమ్మ తల్లి ఆలయం వద్దకు ఆటోపై వెళ్తుండగా చప్పిడివారిపాలెం హైస్కూల్ మలుపు వద్దకు వచ్చేసరికి ట్రాక్టర్ ఢీకొంది. దీంతో ఐదుగురికి స్వల్పగాయాలు కాగా, నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. స్వలగాయాలైనవారిని అంబులెన్స్‌లో కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి తరలించగా తీవ్రంగా గాయపడిన నలుగురిని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తనయుడు సంజీవ్ రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. తక్షణం వైద్యాన్ని అందించాలని వైద్యాధికారులతో మాట్లాడారు. గుబ్బల నాగలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కొత్తపేట ఎస్ఐ జి.సురేంద్ర తెలిపారు.

వైభవంగా తలుపులమ్మ జాతర

» నమూనా ఆలయంలో పూజలు » సాంస్కృతిక కార్యక్రమాలు, కేరళ నృత్యాలు


జాతరలో కేరళ నృత్యాలను ప్రారంభిస్తున్న ఈవో


ప్రత్యేక అలంకరణలో తలుపులమ్మ

తుని రూరల్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లాలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రం తలుపులమ్మ లోవ దేవస్థానంలో గంధ అమావాస్యను పురస్కరించుకుని అమ్మవారి వార్షిక జాతర వైభవంగా జరిగింది. దేవదాయ, ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతర వేడుకల్లో శనివారం చివరిరోజున పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. లోవ దిగువున లోవ కొత్తూరు గ్రామంలో నిర్వహించే ఈ వేడుకను పురస్కరించుకుని నమూనా ఆలయంలో అమ్మవారికి ఆలయ పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, కేరళ నృత్యాలను లోవ దేవస్థానం ఈవో విశ్వనాధరాజు ప్రారంభించారు. వేడుకల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా రూరల్ సీఐ చెన్నకేశవ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆదివారం సాయంత్రం లోవ కొత్తూరు గ్రామంలో అమ్మవారి గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఈవో తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశామని వివరించారు.

పాస్టర్ ప్రవీణ్ ఘటనపై మే 24న సభ

మాజీ ఎంపీ హర్షకుమార్

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): పాస్టర్ ప్రవీణ్ పగడాల సంఘటనపై వచ్చే నెల 24న తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం కొంతమూరు సమీపంలోని ప్రకృతి వనం వద్ద మైదానంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ తెలిపారు. రాజమహేంద్రవరం రాజీవ్‌గాంధీ విద్యాసంస్థల్లో శనివారం విలేకర్లతో మాట్లాడారు. తాను మొదట్నుంచి పాస్టర్ ప్రవీణ్ పగడాలది ప్రమాదం కాదు హత్య అని చెబుతున్నానన్నారు. హైకోర్టులో తాను పిల్ వేశానన్నారు. ఈ సభకు కేఏ పాల్, పాస్టర్ ప్రవీణ్ పగడాలకుటుంబీకులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

అంతర్వేది, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం మోరి గ్రామంలో శుక్రవారం రాత్రి పోతురాజు లక్ష్మీనరసింహారావు (చిన్నా) (43) విద్యుత్ షాక్‌తో మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. అయ్యప్పస్వామి మాలధారణలో ఉన్న లక్ష్మీనరసింహారావు తన స్వగృహంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో పరిశీలిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ కె. దుర్గాశ్రీనివాస్ తెలిపారు.

దిండిలో...

మలికిపురం, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం దిండిలో రొయ్యల చెరువు వద్ద విద్యుత్ షాక్‌తో రామరాజులంకకు చెందిన పున్నం నాగమావుళ్ల (32) శుక్రవారం మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సురేష్ తెలిపారు.

'ఆత్మహత్య చేసుకుంటాం'


మాట్లాడుతున్న బాలమ్మ దంపతులు

దేవీపట్నం, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): పోలవరం ప్యాకేజీ ఇప్పించకపోతే రంపచోడవరం అంబేడ్కర్ సెంటర్‌లో ఈనెల 28న ఎండ్రిన్ తాగి చనిపోతామని దేవీపట్నం మండలం ఏనుగులగూడెం గ్రామానికి చెందిన సుండం బాలమ్మ, ఆమె భర్త అబ్బాయిదొర పేర్కొన్నారు. శనివారం బాలమ్మ మీడియాతో మాట్లాడుతూ పోలవరం ప్యాకేజీ కోసం ఏడేళ్లుగా దేవీపట్నం తహశీల్దార్ కార్యాలయం, ఐటీడీఏ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోలేదన్నారు. ఈనెల 21న స్పందనలో సబ్ కలెక్టర్ కల్పశ్రీని కలవగా పెళ్లి అయిన కారణంగా ప్యాకేజీ రాదని, మూగదానివి అయితే నాకేంటీ ఇది గవర్నమెంట్ జీవో నువ్వు ఏం చేసుకుంటావో చేసుకోమని తనను తక్కువ చేసి మాట్లాడారని ఆరోపించింది. సబ్ కలెక్టర్ మాటలకు బాధ కలిగి తాము చనిపోవడానికి సిద్ధపడ్డామని, మా చావుకి కారణం రంపచోడవరం సబ్ కలెక్టర్, రెవెన్యూ అధికారులేనని ఆదంపతులు తెలిపారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల విజేత 'విశాఖ'


ఫైనల్‌లో తలపడుతున్న విశాఖ, కడప జట్లు


విజేత జట్టుకు ట్రోఫీని అందిస్తున్న దృశ్యం

తొండంగి, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తొండంగి మండలం యల్లయ్యపేటలో జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో విశాఖపట్నం జట్టు విజేతగా నిలిచింది. గ్రామంలో కాశిదేవమ్మ అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా మెరైన్ రాకెట్స్ యూత్ ఆధ్వర్యంలో ఇన్విటేషన్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ నెల 24 నుంచి జరిగిన పోటీల్లో 11 జట్లు పాల్గొన్నాయి. శనివారం తుదిపోరులో విశాఖపట్నం, కడప జట్లు తలపడగా విశాఖ విజేతగా నిలిచింది. కడప జట్టు రన్నర్‌తో సరిపెట్టుకోవలసి వచ్చింది. విజేత జట్టుకు కోడ వెంకటరమణ, కోడా అప్పలరాజు, చొక్కా రాజు సంయుక్తంగా ప్రకటించిన రూ.30వేల నగదుతో పాటు ట్రోఫీని అందించారు. రన్నర్‌కు రూ.20వేల నగదుతో పాటు ట్రోఫీని బహూకరించారు. టీడీపీ జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు కోడ వెంకటరమణ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బహుమతులు అందించారు. కాశిదేవమ్మ ఆలయ కమిటీ, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మోటారు సైకిల్ ఢీకొని వ్యక్తి మృతి

రాయవరం, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): రోడ్డుపై నడిచి వెళ్తున్న వ్యక్తిని మోటారు సైకిలిస్టు ఢీకొనడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందిన సంఘటనపై కేసు నమోదు చేసినట్టు రాయవరం ఎస్ఐ డి.సురేష్‌బాబు శనివారం తెలిపారు. శుక్రవారం రాత్రి అనపర్తి మండలం పులుగుర్త గ్రామానికి చెందిన పల్లెటి రాజు(50) మాచవరం సెంటర్ నుంచి పులుగుర్త వైపునకు నడిచి వెళ్తుండగా మోటారు సైకిలిస్టు వెనుక నుంచి ఢీకొనడంతో రాజు తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న రాయవరం ఎస్ఐ క్షతగాత్రుడిని 108లో రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతిచెందాడు. మృతుడు సోదరుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సురేష్‌బాబు తెలిపారు.

పశ్చిమగోనగూడెంలో మూడు పూరిళ్లు దగ్ధం


దగ్ధమైన ఇళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బత్తుల

కోరుకొండ, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం పశ్చిమగోనగూడెం శెట్టిబలిజపేటలో శుక్రవారం అర్ధరాత్రి విద్యుత్ షాక్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో మూడు తాటాకిళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. నాలుగు కుటుంబాల వారు నిరాశ్రయులయ్యారు. విషయం తెలిసిన వెంటనే రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఘటనా స్థలానికి చేరుకుని బాధితులను ఓదార్చారు. టేకుమూడి మహాలక్ష్మి ఇంట్లో ముగ్గురు దివ్యాంగులు, ఒనుం నాగు, ఒనుం శ్రీనులు అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయారు. ఘటనాస్థలం పక్కనే అద్దెకు ఉంటున్నవారి ద్విచక్రవాహనం కూడా పూర్తిగా దగ్ధమైంది. రెండు అగ్నిమాపక వాహనాలు మంటలను అదుపుచేశాయి. స్థానికుల సాయంతో అతికష్టం మీదప్రాణాలతో బయటపడ్డారు. వారంతా కూలి పనే జీవనాధారం. బాధితులందరికీ ప్రభుత్వం తరుపున నష్టపరిహారాన్ని అందించే ఏర్పాటు చేస్తామని, ఇళ్లు నిర్మించడానికి లోన్లు ఇప్పిస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. తక్షణ సహాయం కింద ఒక్కో కుటుంబానికి రూ.10 వేలు చొప్పున రూ.40వేలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట గ్రామ సర్పంచ్ రొంగల దేవిక శ్రీనివాస్, కోరుకొండ సర్పంచ్ కర్రి లక్ష్మి సరోజ వీరగణేష్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తనకాల నాగేశ్వరరావు, జనసేన నాయకులు అడ్డాల శివ, బదిరెడ్డి దొర, మాజీ సర్పంచ్ కుంచు చల్లారావు, బొమ్మల గంగరాజు, మేడిశెట్టి రాంబాబు అధికారులు ఉన్నారు. అలాగే జనసేన పార్టీ కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి బాధిత కుటుంబాలకు చీరలు, దుప్పట్లు అందజేశారు.

మాదక ద్రవ్యాలతో కుటుంబాలు నాశనం

సెంట్రల్ జైలు ఖైదీలకు 'ఈగల్' ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): మాదక ద్రవ్యాల వాడకం వల్ల ఆరోగ్యం పూర్తిగా దెబ్బతినడమే కాకుండా, కుటుంబాలు నాశనమవుతాయని అడిషనల్ ఎస్పీ (పరిపాలన) ఎన్‌బీఎం మురళీకృష్ణ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ ఎస్.రాహుల్, ఎలైట్ యాంటీ నార్కొటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఈగల్) ఆధ్వర్యంలో నిషేధిత మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, అలవాటును మానుకొనే పద్ధతులపై శనివారం ఖైదీలకు నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్నగా, స్నేహితుల ప్రోద్బలంతో మొదలు పెట్టి కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారన్నారు. బతుకులను బుగ్గిపాలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సులభంగా డబ్బు సంపాదన కోసం చట్ట వ్యతిరేక మార్గాలను ఎంచుకుంటున్నారని, అలాంటి వాళ్లు ఏనాటికైనా శిక్ష అనుభవించకతప్పదని ఎన్నో ఘటనలు రుజువు చేశాయన్నారు. మాదక ద్రవ్యాల కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న వాళ్లు- విడుదలై వెళ్లిన తర్వాత తాము అనుభవించిన కష్టాలను, కుటుంబంతో గడపకుండా కోల్పోయిన జీవితాన్ని సమాజానికి తెలియజేయాలన్నారు. మాదక ద్రవ్యాల వల్ల యువత నాశనం అవుతుందని జిల్లా ఎక్సైజ్ అధికారి లావణ్య అన్నారు. కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయని జైలు డిప్యూటీ సూపరింటెండెంట్ ఎస్. రాజ్‌కుమార్ పేర్కొన్నారు. మనసు ఎప్పుడూ మన ఆధీనంలో ఉంటే చెడు వ్యసనాలకు దూరంగా ఉండొచ్చని జిల్లా అడిషనల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పీఎన్ రాహుల్ అన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, డీఎడిక్షన్ సెంటర్ల ద్వారా ప్రభుత్వం అందించే ఉచిత వైద్యం పొంది కోలుకోవచ్చన్నారు. నిషేధిత మాదక ద్రవ్యాల నిర్మూలనకు ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల సూచనలతో విస్తృతంగా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. తమ అనుభవాలను ఖైదీలు కొందరు స్వయంగా సదస్సులో వివరించారు. విడుదలైన తర్వాత వాటి జోలికి వెళ్లబోమని, అలవాటు ఉన్నవారిని మంచిగా మారే విధంగా చొరవ చూపుతామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కె.సుబ్బరాజు, డీఎస్.రత్నరాజు, జైలు ఉపాధ్యాయుడు చిలుకూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ మురళీకృష్ణ


సత్యసాయి గురుకుల పాఠశాలకు విజనరీ స్కూల్ ఆఫ్ ది ఇయర్ అవార్డు

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): ఉచిత విద్య, మానవతా విలువలకు ప్రాధాన్యమిస్తూ ఎన్నో ఏళ్లుగా ఉత్తమ ఫలితాలను సాధిస్తున్న తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని శ్రీ సత్యసాయి గురుకుల పాఠశాల మోస్ట్ ప్రామిసింగ్ అండ్ విజనరీ స్కూల్ ఆఫ్ ది ఇయర్-2025 అవార్డు సాధించిందని కరెస్పాండెంట్ అయోధ్యుల శ్యామసుందర్, ప్రిన్సిపాల్ కె.గురయ్య శనివారం తెలిపారు. బెంగళూరులో ఈ నెల 25న అవార్డును స్కూల్ తరఫున తాను అందుకున్నానని గురయ్య పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషితో సాధించిన ఉత్తమ ఫలితాలు ఇలాంటి ఉన్నతమైన అవార్డులను తీసుకురావడంలో దోహద పడుతున్నాయని, ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తామని తెలిపారు.


అవార్డు అందుకుంటున్న ప్రిన్సిపాల్ గురయ్య

దొంతికుర్రు మహిళకు 'గిన్నిస్' ధ్రువపత్రం

కాట్రేనికోన, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం దొంతికుర్రుకు చెందిన సంసాని దివ్యస్వరూప కీబోర్డు ప్రదర్శనలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నుంచి ధ్రువపత్రం అందుకున్నారు. విజయవాడ హలేల్ సంగీత పాఠశాల ఆధ్వర్యంలో గతేడాది ఆన్‌లైన్ వేదికగా నిర్వహించిన ప్రపంచ స్థాయి కీబోర్డు సంగీత ప్రదర్శనలో దివ్యస్వరూప పాల్గొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 18 దేశాలకు చెందిన 1046మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి గిన్నిస్ బుక్‌లో చోటు దక్కడంతో పాల్గొన్న వారందరికీ ధ్రువపత్రాలు లభించాయి. సంగీత పాఠశాల ప్రతినిధులు దివ్యస్వరూపకు ధ్రువీకరణపత్రం అందించారు.


ధ్రువపత్రం అందుకుంటున్న దివ్యస్వరూప

గుబ్బాలమ్మకు 8 కిలోల వెండి కిరీటం

కిర్లంపూడి, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త సంపర సుధాకర్ గుబ్బాలమ్మ తల్లికి జాతర సందర్భంగా రూ.10లక్షలు విలువైన 8 కిలోల వెండి కిరీటం చక్రాన్ని బహూకరించారు. వేదమంత్రోచ్చారణల మధ్య అమ్మవారికి కిరీటాన్ని అమర్చారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కాళ్ల వెంకటేష్, గుడాల రాంబాబు, గ్రామపెద్దలు ఉన్నారు.





వేములమ్మకు బోనాలు

రౌతులపూడి, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): గంధామావాస్య పండుగను పురస్కరించుకుని కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం బీబీపట్నంలో గ్రామదేవత అయిన వేములమ్మవారికి శనివారం సాయంత్రం మహిళలు బోనాలు సమర్పించారు.

కాకినాడ

కాపు అభ్యర్థులకు ఆన్‌లైన్‌లో డీఎస్సీ ఉచిత శిక్షణ

కార్పొరేషన్ (కాకినాడ), ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): మెగా డీఎస్సీ ఎస్జీటీ, స్కూలు అసిస్టెంట్ పరీక్షలు రాయబోయే జిల్లాలోని కాపు (కాపు, బలిజ, తెలగ, ఒంటరి) అభ్యర్థులకు ఆన్‌లైన్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. ఆసక్తి గల వారు సోమవారంలోగా సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు కోరారు.



పశు వైద్య దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జేడీ, పశు వైద్యులు, ఉద్యోగులు

ఘనంగా ప్రపంచ పశు వైద్య దినోత్సవం

కాకినాడ క్రైం, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ పశు వైద్య దినోత్సవాన్ని పశు సంవర్థక శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నగరంలోని ఓ ఫంక్షన్ హాలులో శనివారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూగజీవాలైన పశువులు, పెంపుడు జంతువులు, కోళ్ల సంరక్షణ, వైద్య చికిత్స సేవల్లో వెటర్నరీ డాక్టర్ల పాత్ర కీలకమన్నారు. వృత్తిపట్ల, పశువుల ఆరోగ్యం పట్ల అంకితభావంతో సేవలందిస్తామని ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. విజన్ 2047ను దృష్టిలో ఉంచుకుని పాలు, మాంసం, గుడ్ల ఉత్పత్తిని పెంచే దిశగా పశువైద్యులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యాక్సిన్ ప్రొడక్షన్ జేడీ డాక్టర్ చంద్రమౌళినాయక్, కోనసీమ జిల్లా జేడీ డాక్టర్ కె వెంకట్రావు, కాకినాడ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కె.కృష్ణమూర్తి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జిల్లాకు చెందిన డాక్టర్ ఎన్.నిర్మలాకుమారి, ఏడీలు డాక్టర్ సీహెచ్ యోగేశ్వర్, డాక్టర్ కె.సత్యనారాయణ, డాక్టర్ ఎంఎస్ఎన్ మూర్తి, డాక్టర్ ఎల్.అనిత, వెటర్నరీ సర్జన్లు డాక్టర్ గిరీష్‌కుమార్, డాక్టర్ వై.హశ్వంత్, డాక్టర్ ఎం.రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.


పెద్దాపురం, సామర్లకోటల్లో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

వాహనాల తనిఖీ

పిఠాపురం, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): నాకాబందీలో భాగంగా పిఠాపురం బైపాస్‌లోని పాదగయ కూడలి, పట్టణంలోని ఉప్పాడ సెంటర్లో వాహనాలను ఆపి రికార్డులను పరిశీలించారు. రికార్డులు సక్రమంగా లేని ఎనిమిది ఆటోలను సీజ్ చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు. రాత్రి పట్టణంలోని లాడ్జీల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలకు చెందిన వ్యక్తుల వివరాలను పరిశీలించారు. తనిఖీల్లో పిఠాపురం సీఐ శ్రీనివాస్, పట్టణ, రూరల్, గొల్లప్రోలు, కొత్తపల్లి ఎస్ఐలు మణికుమార్, జానీబాషా, రామకృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సామర్లకోట (ఆంధ్రజ్యోతి): జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణంలో పలు వాహనాలు, లాడ్జీలను సామర్లకోట పోలీసులు శనివారం విస్తృతంగా తనిఖీ చేశారు. పట్టణంలోని లాడ్జీల్లో అసాంఘిక కార్యకలాపాలు, పేకాట నేరస్తులు మకాం వేసారా అనే అంశంపై నిర్వహించారు. పోలీసుల తనిఖీలు జరుగుతాయన్న ముందస్తు సమాచారంతో అన్ని లాడ్జీల నిర్వాహకులు అప్రమత్తమయ్యారు.

'రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా జగన్ విష ప్రచారం'

సర్పవరం జంక్షన్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల్లో 10 శాతం ఓట్ల తేడాతో వైసీపీని ఇంటికి పంపిన ప్రజలపై అక్కసు పెంచుకున్న ఆ పార్టీ అధినేత జగన్ రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా ఎన్ఆర్ఐలపై విష ప్రచారం చేస్తున్నారని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు. శనివారం సాయంత్రం వలసపాకల గంగరాజునగర్‌లోని జనసేన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్ఆర్ఐలను అవమానించి, వారి పరువుప్రతిష్ఠలకు భంగం కలిగించేలా చేసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టకుండా జగన్ దిగజారుడు రాజకీయాలకు పాల్పడున్నారని ఆరోపించారు. అసత్య ప్రచారాలు మానుకోకపోతే ప్రజలే జగన్‌కు తగిన గుణపాఠం చెప్తారన్నారు. సమావేశంలో ఎంపీపీ నందిపాటి అనంతలక్ష్మి, జనసేన మండల అధ్యక్షుడు కరెడ్ల గోవిందు, మాదారపు తాతాజీ, బి.మురళీ, శిరంగు శ్రీనివాసరావు, తాటికాయల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నానాజీ

ప్రభుత్వ పాఠశాలకు మైక్ సెట్ అందజేత

పిఠాపురం, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు తెనాలి నియోజకవర్గానికి చెందిన దివ్వెల వెంకయ్యనాయుడు, అత్తోట ఉప సర్పంచ్ దివ్వెల ఏడుకొండలు మైక్‌సెట్‌ను హెచ్‌ఎం వీఏవీ రామకృష్ణకు అందజేశారు. దాతలను పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ లక్ష్మణరావు, పూర్వ విద్యార్థి కొండేపూడి శంకరరావు, కౌన్సిలర్లు రాయుడు శ్రీనుబాబు, అల్లవరపు నగేష్ అభినందించారు.


మైక్ సెట్ అందజేసిన దాత వెంకయ్యనాయుడు

'క్షేత్ర స్థాయిలో సత్ఫలితాలు సాధించాలి'

సామర్లకోట, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): సామర్లకోట జడ్పీ బాలికోన్నత పాఠశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న అటల్ టింకరింగ్ ల్యాబ్ బూట్ సమ్మర్ క్యాంపుల్లో పొందిన శిక్షకులు క్షేత్ర స్థాయిలో సత్ఫలితాలు సాధించాలని జిల్లా సైన్స్ అధికారి ఎం.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం హెచ్‌ఎం యు.మీనామాధురి అధ్యక్షతన జరిగిన సభలో ఎంఈవోలు వై.శివరామకృష్ణయ్య, పట్టపగలు పుల్లయ్య, జిల్లా మానవహక్కుల పరిరక్షణ సంఘ అధ్యక్షుడు నూతలపాటి అప్పలకొండ, విద్యా కమిటీ చైర్‌పర్సన్ పి.భవాని, హెచ్‌ఎం మీనామాధురి పాల్గొన్నారు.

'మత్స్యకారులకు రెట్టింపు పరిహారం హర్షణీయం'

కాకినాడ సిటీ, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): సముద్రంలో చేపల వేట నిషేధ కాలానికి మత్స్యకారులకు రెట్టింపు పరిహారం చెల్లించడం కూటమి ప్రభుత్వ ఘనతే అని రాజ్యసభ సభ్యుడు సతీష్‌బాబు అన్నారు. ఈ మేరకు శనివారం కాకినాడలోని ఆయన క్యాంపు కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. వేట నిషేధ పరిహారాన్ని రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచి చెల్లించడం ద్వారా కూటమి ప్రభుత్వం మరో సంక్షేమ కార్యక్రమానికి నాంది పలికిందన్నారు. కాకినాడ జిల్లాలో 4451 బోట్లపై 24,762 మంది లబ్ధిదారులకు రూ.49.50 కోట్లు డీబీటీ ద్వారా అందించారన్నారు.

'ప్రకృతి వ్యవసాయంతో నాణ్యమైన పంట ఉత్పత్తులు'

కరప, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయంతో నాణ్యమైన పంట ఉత్పత్తులను పొందవచ్చని వ్యవసాయ శాఖ కరప సబ్ డివిజన్ సహాయ సంచాలకుడు కె.బాబూరావు సూచించారు. పాతర్లగడ్డ గ్రామంలో శనివారం ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌పై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఆదర్శ రైతులను సత్కరించారు. సర్పంచ్ నాగిరెడ్డి ఏసుబాబు, జనసేన నాయకుడు బండారు లక్ష్మణరావు, చింత పద్దరాజు, ఎంటీ ధనలక్ష్మి, వీఏఏ హాస్య, యూనిట్ ఇన్చార్జి ఎల్.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ డవలప్‌మెంట్ ఉచిత శిక్షణకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

కాకినాడ సిటీ, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): బీటెక్ విద్యార్థులు 35 మంది కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఫ్రంట్ ఎండ్ సాఫ్ట్‌వేర్ డవలప్‌మెంట్ శిక్షణకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైందని, ఆసక్తి గల అభ్యర్థులు మే 2లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు కోరారు. శనివారం ఈ మేరకు ఆయన క్యాంపు కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ శిక్షణ యువతలో ఆత్మవిశ్వాసాన్ని, కొత్త అవకాశాలను, విజయవంతమైన కెరీర్ మార్గాలను ఏర్పరచగలదన్నారు.

పెద్దాపురప్పాడు హైస్కూల్ వజ్రోత్సవాలు ఆరంభం



వజ్రోత్సవ వేడుకల ప్రారంభ సభలో మాట్లాడుతున్న కాకినాడ రూరల్ ఎమ్మెల్యే నానాజీ. వేదికపై ఎమ్మెల్సీ త్రిమూర్తులు, మాజీ మంత్రి చిక్కాల

కరప, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దాపురప్పాడు బిరుదా సూర్యనారాయణ (ఫకీర్రావు) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వజ్రోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. తొలి రోజైన శనివారం ఎక్కడెక్కడో ఉన్న వందలాది మంది పూర్వ విద్యార్థులు హాజరై ఆత్మీయంగా పలకరించుకున్నారు. హైస్కూలు స్థల దాత, దివంగత మాజీ ఎమ్మెల్యే బిరుదా సూర్యనారాయణ చిత్రపటాన్ని పూలతో అలంకరించిన ప్రత్యేక వాహనంపై ఉంచి విజయరాయుడుపాలెంలోని ఆయన స్వగృహం నుంచి భారీ ర్యాలీగా పెద్దాపురప్పాడు హైస్కూల్ ప్రాంగణానికి చేరుకున్నారు. ర్యాలీని రిటైర్డ్ లేబర్ ఆఫీసర్ నల్లా వెంకన్న జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్యే పంతం నానాజీ, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం హైస్కూల్ ప్రాంగణంలోని సూర్యనారాయణ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల ప్రాంగణంలో 1995-96 బ్యాచ్ విద్యార్థులు ఏర్పాటుచేసిన గాంధీజీ విగ్రహాన్ని ప్రారంభించారు. ఎన్‌సీసీ క్యాడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం సభా ప్రాంగణానికి చేరుకున్నారు. జాతీయ పతాకాన్ని పాఠశాల హెచ్‌ఎం ఎస్ఎస్ఎస్ఎస్ఎం శ్రీనివాస్, వజ్రోత్సవ వేడుకల పతాకాన్ని హైస్కూల్ మొదటి బ్యాచ్ (1950) విద్యార్థి కాకర్లపూడి సుబ్బరాజు ఆవిష్కరించారు. ఎమ్మెల్యే పంతం నానాజీ, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, మాజీ మంత్రి చిక్కాల, బిరుదా సూర్యనారాయణ కుటుంబసభ్యులు జ్యోతిప్రజ్వలన చేసి వజ్రోత్సవ వేడుకలను ప్రారంభించారు. పలువురు ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, అధికారులు విద్యాభివృద్ధికి ఫకీర్రావు చేసిన సేవలను కొనియాడారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాఠశాల అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యాచరణపై జరిగిన మేథో సదస్సులో పలువురు వారి అభిప్రాయాలను వెలిబుచ్చారు. కశ్మీర్‌లో ఉగ్రవాదుల కాల్పుల్లో మరణించిన వారి ఆత్మలకు శాంతి కలగాలని కోరుతూ రెండునిమిషాలు మౌనం పాటించారు.

దాత ఆశయానికి కొనసాగింపుగా స్థానిక యువత నైపుణ్యాభివృద్ధికి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే నానాజీను పలువురు పూర్వ విద్యార్థులు కోరారు. డిజిటల్ లైబ్రరీతో పాటు క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులకు అవసరమైన సదుపాయలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వంతో చర్చించి త్వరలోనే ఇక్కడ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు.

సర్పంచ్ బిరుదా సరస్వతి, ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మిసత్తిబాబు, ఎంపీటీసీ పబ్బినీడి పద్మావతి, ఎంపీడీవో అనుపమ, తహసీల్దారు సత్యనారాయణ, ఎంఈవోలు కొప్పుల బులికృష్ణవేణి, పత్తి సత్యనారాయణ, నాయకులు మెర్ల వీరయ్యచౌదరి, గొల్లపల్లి బుజ్జి, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు బొండా సూర్యనారాయణ (చంటిబాబు), బొండా పట్టాభిరామయ్య, ఐరెడ్డి సత్యనారాయణ, యర్రంశెట్టి సత్యనారాయణ, బిరుదా బాబు, దేవు సదానందమూర్తి, యాళ్ల కృష్ణారావు, నల్లా సత్యనారాయణమూర్తి, గొల్లపల్లి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



పిఠాపురంలో ప్రదర్శన నిర్వహిస్తున్న జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం



కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెంలో మృతుల చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న చిన్నారి, ప్రజలు

పహల్గాం అమరవీరులకు నివాళి

సర్పవరం జంక్షన్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): జమ్మూ కశ్మీర్‌లో పర్యాటకులపై టెర్రరిస్టుల దాడిని ఖండిస్తూ, మృతులకు నివాళులర్పిస్తూ శనివారం హిందు, ముస్లిం, క్రైస్తవ, మైనారిటీ, బౌద్ధులు, మార్క్సిస్టులు, అంబేడ్కర్‌వాదులు, పెన్షనర్లు, ఉపాధ్యాయ సంఘం, విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కాకినాడ రూరల్ ఇంద్రపాలెం, చీడిగ గ్రామాలకు చెందిన వారంతా ఇంద్రపాలెం అల్లూరి సెంటర్లో కొవ్వొత్తులతో ర్యాలీ జరిపి మానవహారంగా ఏర్పడ్డారు. ఉగ్రవాదం నశించాలి, మతసామరస్యం వర్థిల్లాలి, మృతుల ఆత్మకు శాంతి కలగాలంటూ నినాదాలు చేశారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

పిఠాపురం (ఆంధ్రజ్యోతి): జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రదాడిని నిరసిస్తూ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఉప్పాడ సెంటర్లో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. నాయకులు డాక్టర్ ఎన్.సూర్యనారాయణ, జీఎస్ భాస్కర్, వడిశెట్టి సత్యనారాయణరెడ్డి, అప్పారావు, ప్రసాద్, ఏలేటి నానిబాబు, తుమ్మల సూరిబాబు, మణికంఠ, ప్రసాద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ సిటీ (ఆంధ్రజ్యోతి): కశ్మీర్‌లోని పహల్గాంలో టూరిస్టులపై ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ మేయర్ సుంకర పావని ఖండించారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు.

'సివిల్ సర్వీస్ సవరణ చట్టాన్ని ఉపసంహరించాలి'

కార్పొరేషన్(కాకినాడ), ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.పద్మనాభం అధ్యక్షతన పెన్షనర్స్ భవన్‌లో శనివారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సివిల్ సర్వీస్ సవరణ చట్టంతో ప్రభుత్వ పెన్షన్‌దారులకు తీరని నష్టం జరిగే అవకాశముందన్నారు. సివిల్ సర్వీస్ పెన్షన్ రోల్స్ 1972 సవరణ చేస్తూ ఆర్థిక బిల్లులతో కలిపి రహస్యంగా ఆమోదించారన్నారు. సమా వేశంలో అధ్యక్షుడు ఎన్.వెంకట్రావు, కోశాధికారి వి.శేషగిరి, జేఏసీ సభ్యులు కొప్పర్తి సీహెచ్‌వీఎస్ ప్రసాద్, బి.భాస్కరరావు పాల్గొన్నారు.

1 నుంచి వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు

కార్పొరేషన్ (కాకినాడ), ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని వివిధ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 8 నుంచి 14 సంవత్సరాలు వయసు గల 25 మంది బాలురు, 25 మంది బాలికలకు మే 1 నుంచి 31 వరకు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహిస్తామని జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి బి.శ్రీనివాస్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన అధ్యక్షతన జిల్లా క్రీడా అసోసియేషన్ సభ్యులు, క్రీడా శిక్షకులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో 50 వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ప్రతిరోజూ ఉదయం 6 నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. శిబిర ఇన్‌చార్జిలు 'శాప్' సూచించిన అప్లికేషన్ ఫారాలను క్రీడాకారులతో పూర్తి చేయించాలన్నారు. ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా హాజరుతో పాటు ఫొటోలను కూడా సూచించిన వాట్సాప్ గ్రూపులో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థకు పంపాల్సి ఉంటుందన్నారు. ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ ఎలీషాబాబు, జిల్లా వ్యాయామోధ్యాయుల సంఘం తరఫున కె.నూకరాజు, హాకీ అసోసియేషన్ తరఫున వి.రవిరాజు, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ కె.సుబ్రహ్మణ్యేశ్వరరావు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శ్రీనివాస్‌కుమార్


రమేష్‌కు రూ.50వేల నగదు అందిస్తున్న దృశ్యం

నిరుపేద విద్యార్థిని తండ్రి రమేష్‌కు రూ.50వేలు సాయం

సర్పవరం జంక్షన్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): కాకినాడ రూరల్ రమణయ్యపేట మూర్తి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ పాలిక నరసింహమూర్తి ఆధ్వర్యంలో నిరుపేద వర్గానికి చెందిన నురుకుర్తి రమేష్-మార్తమ దంపతులకు వైద్య ఖర్చుల కోసం రూ. 50వేలు అందించారు. అనంతరం పదో తరగతిలో 500 కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు, ఉత్తమ విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టీడీపీ నేత మహేష్‌కు పితృ వియోగం

కరప, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): పెనుగుదురు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్‌నాయకుడు, కరప మండల అంబేడ్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు పులపకూర శుభామహేష్ తండ్రి వెంకట్రావు (64) శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. ఆయన నేత్రాలను కాకినాడ రెడ్‌క్రాస్ ఐ బ్యాంకుకు దానం చేశారు. మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, టీడీపీ కాకినాడ రూరల్ కో-ఆర్డినేటర్ పిల్లి సత్తిబాబు, సర్పంచ్‌లు సవిలే నీలిమారాజేష్, సాదే ఆశాజ్యోతికుమార్, మాజీ సర్పంచ్‌లు రెడ్డిపల్లి నారాయణరావు, పంపన కన్నారావు, మాజీ ఎంపీటీసీ తుమ్మలపల్లి మాచరరావు, పబ్బినీడి హరిబాబు, పితాని శ్రీనివాసరావు, వై.సుకుమార్ తదితరులు వెంకట్రావు భౌతికకాయానికి నివాళులర్పించారు.


పులపకూర వెంకట్రావు (ఫైల్ ఫొటో)

శ్రీనివాస రామానుజన్‌కు నివాళి

సామర్లకోట, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి అయోధ్యరామపురం మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తోటకూర సాయిరామకృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. రామానుజన్ జీవిత విశేషాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

నేడు 'జాతక మాణిక్యం' పుస్తకావిష్కరణ

కార్పొరేషన్ (కాకినాడ), ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): వేదాంగమైన జ్యోతిష శాస్త్రంలోని వివిధ అంశాలపై ప్రముఖ పండితుడు, పంచాంగకర్త డాక్టర్ సరిపెల్ల శ్రీరామచంద్రమూర్తి రచించిన పరిశోధనా గ్రంథం 'జాతక మాణిక్యం' పుస్తకావిష్కరణ నగరంలోని చల్లా ఫంక్షన్ హాల్‌లో ఆదివారం సాయంత్రం 6.26 గంటలకు జరుగుతుంది. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు దీనిని ఆవిష్కరిస్తారు.

రేపటి నుంచి వేసవి శిక్షణ

కాకినాడ సిటీ, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ-ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రతిఏటా నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులను ఈ నెల 28 నుంచి జూన్ 6 వరకు కాకినాడలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించనున్నట్లు సంస్థ కార్యదర్శి వీఎల్ఎన్ఎస్వీ ప్రసాద్ తెలిపారు. విద్యార్థులకు కథలు చెప్పడం, కథలు చద వడం, చిత్రలేఖనం, పేపర్ క్రాఫ్ట్, సంగీతం, పేపర్ క్రాఫ్ట్, డాన్స్, పప్పెట్ మేకింగ్, మ్యాజిక్ వంటి సృజనాత్మక అంశాల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో శిక్షణ ఇప్పిస్తామన్నారు.

విజన్ యాక్షన్ ప్లాన్ తయారీపై అవగాహన

పెద్దాపురం, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): పెద్దాపురం నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో విజన్ యాక్షన్ ప్లాన్ రూపకల్పనపై శనివారం నిర్వహించిన సమావేశానికి ఆర్డీవో కె.శ్రీరమణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీనికి సంబంధించి కమిటీని ఏర్పాటు చేశామని చెప్పారు. చైర్మన్‌గా ఆర్డీవో శ్రీరమణి, కన్వీనర్‌గా పెద్దాపురం ఎంపీడీవో శ్రీలలిత, సభ్యులుగా మండల స్థాయి అధికారులు ఉంటారన్నారు. అధికారులకు విజన్ యాక్షన్ ప్లాన్ తయారీపై అవగాహన కల్పించారు.


దుర్గాడలో మాస శివరాత్రి పూజలు

గొల్లప్రోలు రూరల్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలు మండలం దుర్గాడ శివాలయంలో శనివారం మాస శివరాత్రి, శనిత్రయోదశి పూజలు జరిగాయి. పంచాయతన సమేత ఉమారామలింగేశ్వరస్వామికి అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు పంచామృతాలు, హరిద్ర, కుంకుమ, సుగంధ జలాలతో అభిషేకం నిర్వహించి పుష్పాలతో అలంకారం చేశారు. లలితాదేవి శ్రీసూక్త, దుర్గా సూక్త సహస్రపారాయణ చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. ఆలయ సేవా సమితి సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

రేపు పీజీఆర్ఎస్

పిఠాపురం, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పాతబస్టాండు వద్ద గల పాడా కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్టు ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.చైత్రవర్షిణి తెలిపారు. ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగే వేదికకు అన్ని శాఖల డివిజనల్, మండల స్థాయి అధికారులు హాజరు కావాలని ఆమె ఆదేశించారు.

శాంతివర్ధన పాఠశాలను తనిఖీ చేసిన జడ్జి

పెద్దాపురం, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి):మండలంలోని పులిమేరు శివారులో ఉన్న శాంతివర్ధన విభిన్న ప్రతిభావంతుల ప్రత్యేక పాఠశాలను హైకోర్టు ఆదేశాల మేరకు ఎంఎల్ఎస్‌సీ ప్యానెల్ అడ్వకేట్స్, పారా లీగల్ వలంటీర్లతో కూడిన బృందంతో కలిసి అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ జి.బుల్లెమ్మ శనివారం తనిఖీ చేశారు. తరగతులు, పడక గదులు, మరుగుదొడ్లు, వంట గది, ఫిజియోథెరపీ జరుగుతున్న విధానాన్ని, అన్ని రికార్డులను పరిశీలించి విషయాలను పాఠశాల నిర్వాహకుడు రాయవరపు వీరబాబును అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పిల్లలకు బస్ పాసులు అందజేశారు. అడ్వకేట్లు ఎం.రాంబాబు, ఎస్.దుర్గారావు, కేఎంఎల్ గణేష్, పీఎల్వీస్ అప్పలకొండ, ఎస్వీ రమణ, బి.సూర్యనారాయణ, ఎం.చంద్రరావు, నానిబాబు, కేవీవీ లక్ష్మి, పాఠశాల పరిపాలనాధికారి వేణు, బాబీ, బుజ్జి, సిబ్బంది పాల్గొన్నారు.

మే డే కరపత్రాల ఆవిష్కరణ

గొల్లప్రోలు, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే 139వ మేడే వారోత్సవాల కరపత్రాలను ఏఐఆర్‌సీఎస్ జిల్లా అధ్యక్షుడు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్‌టీయూ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు కుంచే అంజిబాబు ఆవిష్కరించారు. గొల్లప్రోలు పట్టణ శివారులోని కాలనీలో శనివారం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మే 1 నుంచి 6వ తేదీ వరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. జిల్లా నాయకులు డి.నారాయణమూర్తి, గొర్ల శివ, కేశవరపు వీరన్న, మేడిశెట్టి గణేష్, కానూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఏడీబీ రోడ్డు పరిశీలన

సామర్లకోట, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): రాజానగరం-కాకినాడ ఏడీబీ రోడ్డులోని సామర్లకోట, పెద్దాపురం, అచ్చంపేట, ఉండూరుల్లో జరుగుతున్న విస్తరణ, అభివృద్ధి పనులను మంత్రి జనార్దనరెడ్డి శనివారం సాయంత్రం పరిశీలించారు. ఏడీబీ రోడ్డు నిర్మాణంతో రవాణా అవసరాలు ఎంతగా మెరుగయ్యాయో మంత్రి జనార్దనరెడ్డికి పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప వివరించారు.

ఆర్థిక సహాయం అందజేత

అన్నవరం, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): గ్రామానికి చెందిన కొల్లు శివ కుమారుడు ప్రమాదానికి గురికావడంతో ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ముదునూరి మురళీకృష్ణంరాజు ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దడాల సతీష్, కొండపల్లి అప్పారావు, బొబ్బిలి వెంకన్న బాబు, తాటిపాక కృష్ణ, కొల్లు గణేష్, బీర్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • దేవీపట్నం • రాజవొమ్మంగి • అడ్డతీగల • గంగవరం • వై రామవరం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక


కూనవరం గ్రామసభలో పాల్గొన్న చింతూరు ఐటీడీఏ పీవో

ప్రశాంతంగా పోలవరం గ్రామసభ

కూనవరం, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): కూనవరంలో శనివారం పోలవరం గ్రామసభ ప్రశాంతంగా జరిగింది. మొత్తం 1,183మంది అర్హులుగా గుర్తించగా 179మందిని ఇన్ఎలిజిబుల్‌లో ఉంచారు. కార్యక్రమంలో చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వ భరత్ పాల్గొన్నారు. అర్హులందరికీ న్యాయం జరుగుతుందని, ఎవరికైనా ఇబ్బందులుంటే దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు. అయితే 179మంది జాబితాలో ఇంకా చాలామంది అర్హులున్నారని, వారి పేర్లు కూడా ఎలిజిబుల్‌లో జాబితాలో చేర్చాలని నిర్వాసితులు కోరుతున్నారు. నిర్వాసితుల పేర్లు అధికారులు సభలో చదివి వినిపించారు. అయితే ఈజాబితాలో తెలంగాణకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు ఉండడం విశేషం. వీరితో పాటు 2022 కటాఫ్ డేట్ కంటే ముందు వివాహమైన మహిళల పేర్లు ఈజాబితాలో చేర్చడంతో విమర్శలు వస్తున్నాయి.

ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

రంపచోడవరం, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): 2025-26 విద్యా సంవత్సరానికి రంపచోడవరం, చింతూరు పరిధిలోని 4 బాలురు, 4 బాలికల గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య తెలిపారు. అడ్డతీగల బాలుర కళాశాలలో ఎంపీసీ-40, బైపీసీ-40, సీఈసీ-40, రంపచోడవరం బాలుర కళాశాలలో ఎంపీసీ-40, బైపీసీ-40, హెచ్ఈసీ-40, ఏఅండ్‌టీ-40, మారేడుమిల్లి బాలురు కళాశాలలో ఎంపీసీ-40, బైపీసీ-40, సీఈసీ-40, హెచ్ఈసీ-40 సీట్లు ఉన్నాయన్నారు. చింతూరు బాలుర కళాశాలలో ఎంపీసీ-40, బైపీసీ-40, హెచ్ఈసీ- 40, రంపచోడవరం బాలికల కళాశాలలో ఎంపీసీ-40, బైపీసీ-40, సీఈసీ-40, హెచ్ఈసీ-40, ఏఅండ్‌టీ-40, రాజవొమ్మంగి బాలికలు కళాశాలలో ఎంపీసీ-40, బైపీసీ-40, హెచ్ఈసీ-40, వై.రామవారం బాలికలు కళాశాలలో ఎంపీసీ-40, బైపీసీ-40, కూనవరం బాలికలు కళాశాలలో ఎంపీసీ-40, బైపీసీ-40, సీఈసీ-40 సీట్లు ఉన్నట్లు తెలిపారు. దరఖాస్తులు మే 18వ తేదీలోగా ఆన్‌లైన్‌లో https:twreiscet.apcfss.in వెబ్‌సైట్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు సమీప గురుకుల కళాశాల ప్రిన్సిపాల్, ఫోన్ నెంబర్ 94909 57242ను సంప్రదించాలన్నారు.

టెన్త్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు


విద్యార్థి అజయ్‌కి బహుమతి అందజేస్తున్న చీఫ్ ఇంజనీర్ వాసుదేవరాపు తదితరులు

మోతుగూడెం, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షల్లో లోయర్ సీలేరు డీఏవీ పాఠశాల విద్యార్థులు గిడ్డి అజయ్ 550, కేయూ కిరణ్ 547, తాప్సినేహార 545 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీర్, ఎల్ఎంసీ చైర్మన్ వాసుదేవరావు, ప్లాంట్ మేనేజర్ బాలకృష్ణ, డీఈటీ వరప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు మల్లెల రఘురామ్‌లు బహుమతులు అందజేశారు. భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీఏవీ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

దేవీపట్నం, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని పరగసానిపాడు కాలనీ నుంచి ఇందుకూరుపేట వెళ్లే రహదారిలో శనివారం పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. మోటారు వెహికల్ చట్టాన్ని ఉల్లంఘించిన పలువురికి చలాన్లు విధించారు. ట్రాఫిక్ నిబంధనలపై వారికి అవగాహన కల్పించినట్లు ఎస్ఐ షరీఫ్ తెలిపారు.


వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ

తాటిముంజులు...భలే పసందు..

మోతుగూడెం, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): మోతుగూడెం పరిధిలో దెబ్బగూడెం గ్రామంలో భానుడు భగ్గుమంటున్నాడు. ఎండ తీవ్రతకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఎండ నుంచి సేద తీరడానికి ప్రజలు తాటి ముంజులుపై మక్కువ చూపుతున్నారు. దెబ్బగూడెం రోడ్డు సమీపంలో తాటిముంజుల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. డజన్ రూ.50 చొప్పున విక్రయిస్తున్నారు.


తాటిముంజులను విక్రయిస్తున్న దృశ్యం

ఉత్తరకంచిలో జనసేన జెండా ఆవిష్కరణ

ప్రత్తిపాడు, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): ప్రతి గ్రామంలో జనసేన జెండా రెపరెపలాడించడమే తమ లక్ష్యమని జిల్లా జనసేన అధ్యక్షుడు, కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)అన్నారు. ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి గ్రామంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు శీరం శ్రీను, గ్రామ అధ్యక్షులు కుప్పెన శ్రీను అధ్యక్షతన గ్రామ జనసైనికులు ఆధ్వర్యంలో జనసేన జెండా స్థూపాన్ని ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా విచ్చేసిన తుమ్మలబాబు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్‌తో కలిసి జనసేన జెండాను ఆవిష్కరించారు.జనసేన పార్టీ కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చొరవతోనే సాధ్యమైందన్నారు. రైతన్నలకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు 24గంటల్లో ధాన్యం సొమ్ము రైతు అకౌంట్లో జమ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పెంటకోట మోహన, సంయుక్త కార్యదర్శి దాసంశేషారావు, జనసేన నాయకులు రామకుర్తి కామేష్,గాబు సుభాష్, కరణం సుబ్రహ్మణ్యం, తలపంటి బుజ్జి, దలే జ్యోతి, మేకల కృష్ణ, పిల్లా పద్మరాజు, గంగిరెడ్ల మణికంఠ, అచ్చేవీరబాబు, గుండం సత్యనారాయణ పాల్గొన్నారు.


ఉత్తరకంచిలో పార్టీ జెండాను ఆవిష్కరించిన జనసేన నాయకులు, జనసైనికులు

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

మత్స్యకారులకు అండగా కూటమి ప్రభుత్వం

● టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు

తుని రూరల్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): మత్స్యకార కుటుంబాలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని టీడీపీ సీనియర్ నాయకుడు, పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకు కట్టుబడిపని చేస్తుందన్నారు. ఆ దిశగా మత్స్యకారులకు వేట నిషేధ భృతి కింద ఒక్కొక్కరికి రూ.20వేలు అందజేసిందని, ఇందులో భాగంగా తొండంగి మండలంలోని మత్స్యకారులు రూ.5.52కోట్లు మేర ఆర్థిక ప్రయోజనం అందిస్తున్నామన్నారు. వేట నిషేధ భృతి నిధులు విడుదలైన నేపథ్యంలో టీడీపీ మండలాధ్యక్షుడు చొక్కా అప్పారావు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు కోడా వెంకటరమణ ఆధ్వర్యంలో యనమలను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చొక్కాకాశీ, ఎస్. రాంబాబు, బడే మంగా, గంటా లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

యనమలను కలిసిన తుని మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం

తుని మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుని తేటగుంటలో మర్యాదపూర్వకంగా కలిశారు. సీనియర్ నాయకుడు యనమల రాజేష్, చింతమనేని అబ్బాయి ఆధ్వర్యంలో ఏఎంసీ చైర్మన్ అంకంరెడ్డి రమేష్, వైస్ చైర్మన్ అద్దేపల్లి జానకిగౌరీ, డైరెక్టర్లుగా నియామకమైన అత్తి అరుణకుమారి, బొప్పన రాము, దాసరి వెంకటలక్ష్మి, కాకాడ వరలక్ష్మి, కొంగర విశాలాక్షి, కోడా వీర వెంకటలక్ష్మి, లంక సునీల్‌రాజ్, పక్కుతి రత్నం, పోల్నాటి రూప, పోతల రాంబాబు, సంఘంశెట్టి సూర్యనారాయణమ్మ, షేక్ అబ్దుల్‌రబ్బాని, ఎలాగా రాజబాబు తదితరులు యనమల కలిసిన వారిలో ఉన్నారు. యనమల మాట్లాడుతూ రైతు అవసరాలు కనుగుణంగా కమిటీ సభ్యులు పని చేయాలని కోరారు.


యనమలను మర్యాదపూర్వకంగా కలిసిన మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం

లాడ్జీల తనిఖీ


బాలాజీ లాడ్జీలో రికార్డు తనిఖీ చేస్తున్న ఎస్ఐ శివనాగబాబు

గండేపల్లి, ఏప్రిల్26 (ఆంధ్రజ్యోతి): నీలాద్రిరావుపేట గ్రామశివారున లాడ్జిలను శనివారం గండేపల్లి ఎస్ఐ యువి శివనాగబాబు తనిఖీ చేశారు. లాడ్జిల్లో రికార్డులు పరిశీలించారు. అన్ని రికార్డులు సక్రమంగా ఉండాలని, లాడ్జిల్లో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు చేపట్టరాదని సూచించారు.

'ఆదిత్య'కు ఐపీ అండ్ మ్యూజిక్ అవార్డు

గండేపల్లి, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ మేధోసంపత్తి దినోత్సవం పురస్కరించుకుని గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్శిటీకి ఐపీ అండ్ మ్యూజిక్ అవార్డు 2025 లభించినట్టు డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆవిష్కరణలు, మేధోసంపత్తిఐ అవగాహన పెంపొందించడంలో వర్సిటీ చేసిన విశేష కృషిని గుర్తించి ఈ అవార్డు అందజేశారన్నారు.

తుమ్మలపల్లి రమేష్ పరామర్శ

గండేపల్లి, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): మండలంలో ఉప్పలపాడు గ్రామానికి చెందిన జనసేన సీనియర్ నాయకుడు మేడిబోయిన శ్రీను ఇటీవల బైక్‌పై నుంచి పడి గాయపడ్డారు. ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న ఆయన్ను శనివారం జనసేన జగ్గంపేట ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్ పరామర్శించి యోగ క్షేమాలు తెలుసుకున్నారు.

సంపద తయారీ కేంద్రం పరిశీలన


సంపద తయారీ కేంద్రం వద్ద జిల్లా పంచాయతీ అధికారి

కిర్లంపూడి, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రామకృష్ణాపురం గ్రామ పంచాయతీలో జరుగుతున్న స్వామిత్వ సర్వేను శనివారం జిల్లా పంచాయతీ అధికారి రవి కుమార్, డివిజనల్ పంచాయతీ అధికారి బాలామణి తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సంపద తయారీ కేంద్రం పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ విస్తరణాధికారి ఎన్.సత్యప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సతీష్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

భానుడి భగభగ


నిర్మానుష్యంగా ఉన్న ప్రత్తిపాడు జాతీయ రహదారి

ప్రత్తిపాడు, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడులో శనివారం భానుడు ఉగ్రరూపం దాల్చడంతో ఎండ తీవ్రత, వడగాల్పులకు ప్రజలుబెంబేలెత్తారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వడగాల్పులు వీయడంతో ఇళ్లకే పరిమితమయ్యారు. దీంతో ప్రత్తిపాడు-ధర్మవరం 16వ నెంబరు జాతీయ రహదారి నిర్మానుషంగా మారింది. వడగాల్పులకు వాహనాలు చెట్ల కింద నిలిపివేయడంతో జాతీయ రహదారిపై వాహన రాకపోకలు స్తంభించిపోయాయి.

ఏడీబీ రోడ్డు పనులు పరిశీలించిన మంత్రి జనార్దన్‌రెడ్డి


మంత్రితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నెహ్రూ

గండేపల్లి, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని సూరంపాలెం శివారు రామేశ్వరంపేట గ్రామం వద్ద సామర్లకోట నుంచి రాజానగరం వెళ్లే ఏడీబీ రోడ్డు పనులను శనివారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పరిశీలించారు. మంత్రికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, నిమ్మకాయల చినరాజప్ప, టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌తో కలిసి రోడ్డు పనులు పరిశీలించా రు. ఈ రోడ్డు సర్కిల్‌లో విద్యాస్థలు ఎక్కువగా ఉండడంతో హాస్టల్స్, స్టడీ సెంటర్లు ఉన్నాయని, వీటన్నింటికి అనువుగా ఇక్కడ ఫ్లై ఓవర్ క్లోజ్ బ్రిడ్జి కాకుండా పిల్లర్స్‌పై ఏర్పాటు చేయాలని మంత్రికి ఎమ్మెల్యే నెహ్రూ విన్నవించారు. దీనిపై తగు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు తదితరులు ఉన్నారు. అలాగే మండలంలోని యల్లమిల్లి నుంచి కె.గోపాలపురం వరకు 14 కిలోమీటర్లు రూ.3.20కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ పనులను శనివారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పరిశీలించారు.

ప్రభుత్వ ఉద్యోగుల రక్తదాన శిబిరం

జగ్గంపేట, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద జగ్గంపేట మార్కెట్ కమిటీ భవనంలో ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఉద్యోగుల రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శనివారం ప్రారంభించారు. రెడ్‌క్రాస్ డాక్టర్ పరాసార ఆధ్వర్యంలో రక్తాన్ని సేకరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరునెలలకు ఒకసారి రక్తదానం చేయడం ద్వారా దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు రాకుండా మంచి ఆరోగ్యంతో జీవనం సాగించవచ్చన్నారు. ఎంపీపీ అత్తులూరి నాగబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, తహశీల్దార్ శ్రీరామ్, సీడీపీవో పూర్ణిమ, ఎంఈవో స్వామి, జిల్లా యూటీఎఫ్ నాయకులు పడాల వీరవెంకట సత్యనారాయణ(పీవీ) పంచాయతీ సెక్రటరీలు పలువురు పాల్గొని రక్తదానం చేశారు.


రక్తదానం చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు

పదో తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే సన్మానం


విద్యార్థులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన గవర్నమెంట్ హైస్కూల్ జగ్గంపేట విద్యార్థిని అన్నం దేవులశామ్యూల్ (579), జడ్పీ హైస్కూల్ రాజపూడి విద్యార్థిని దేగల సుబ్బలక్ష్మి (570), రాజపూడి హైస్కూల్ విద్యార్థిని పైలా కావ్యశ్రీ (568), జిల్లా పరిషత్ హైస్కూల్ మావిడాడ విద్యార్థిని గౌతమి జోస్నాకు (566)ను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, గండేపల్లి జడ్పీటీసీ పరిమి మంగతాయారుబాబు, ఎంఈవో స్వామి, యూటీఎఫ్ నేత పడాల వీర వెంకట సత్యనారాయణ (పీవీ), తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాదులను ఏరివేయాలి

ప్రత్తిపాడు, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): ఉగ్రవాదులను ఏరివేయాలని డిమాండ్ చేస్తూ శనివారం రాత్రి మండలంలోని ధర్మవరంలో గ్రామస్తులు భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక జగన్ కాలనీ నుంచి ఈ ర్యాలీ ప్రధాన రహదారిపై మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న వినాయక గుడి బైపాస్ రోడ్డు జంక్షన్ వరకు కొనసాగింది. పహల్గాంలో పర్యాటకులపై దాడికి పాల్పడిన ఉగ్రవాదులను వెంటనే కఠినంగా శిక్షించాలని, ప్రశాంత కాశ్మీర్‌లో ఉగ్రవాద బెడద లేకుండా పూర్తిగా నిర్మూలించాలని గ్రామస్తులు నినాదాలు చేశారు. ఉగ్రదాడిలో మృతి చెందినవారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థనలు చేశారు. స్థానిక ప్రముఖులు దొడ్డిపట్ల సోమన్నదొర, చుక్కల సత్యనారాయణ, చెక్కపల్లి ఆకాష్, ఊటా వీరబాబు, దాడి చిన్నారావు, బత్తుల రాంబాబు, ఆర్. సూర్యనారాయణ, నానిపల్లి శ్రీనివాస్, గొర్ల శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.


ధర్మవరంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

ఏలేశ్వరం: జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రమూకలు విచక్షణ రహితంగా జరిపిన కాల్పుల్లో 28 మంది ప్రాణాలు కోల్పోవడంపై దేశ ప్రజల్లో తీవ్ర ఆవేదన కలిగించిందని ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం సభ్యుడు అన్నారు. శనివారం రాత్రి బాలాజీ చౌక్ సెంటర్‌లో ఆ సంఘం నేతృత్వంలో ఉగ్రవాదం నశించాలంటూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సంతాపం తెలిపారు.



ఏలేశ్వరంలో కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న పీపీపీ సంఘం సభ్యులు

ప్రకృతి వ్యవసాయంపై వైపు మొగ్గు చూపాలి


పేరవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు

ఏలేశ్వరం, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): రైతులు రసాయన ఎరువులు, పురుగుల మందుల వాడకాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయంపై మొగ్గుచూపాలని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అన్నారు. శనివారం ప్రకృతి వ్యవసాయ అధికారులు నేతృత్వంలో మండలంలోని పేరవరం గ్రామంలో రైతులకు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రదాడిని ఖండించాలి


కత్తిపూడిలో కొవ్వొత్తులతో నిరసన దృశ్యం

శంఖవరం, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): భారతీయులపై జమ్ము కాశ్మీరులో జరిగిన ఉగ్ర దాడిని ప్రతీ దేశపౌరుడు తీవ్రంగా ఖండించాలని కత్తిపూడి వాసవీక్లబ్ అధ్యక్షుడు ఉప్పల బాబీ అన్నారు. దాడిలో మరణించిన పర్యాటకులకు కొవ్వొత్తులతో నివాళులర్పించి కత్తిపూడిలో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేసారు. కార్యక్రమంలో సెక్రటరీ కొత్త సిద్దు, కట్టా బసవయ్యరాజేష్, చలపతి పాల్గొన్నారు.

కిర్లంపూడి సర్వ సభ్య సమావేశం


మాట్లాడుతున్న ఎంపీపీ తోట రవి

కిర్లంపూడి, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): కిర్లంపూడి మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ తోట రవి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరయ్యారు. ఎంపీడీవో హరికృష్ణ సమక్షంలో అధికారులు తమ శాఖ ద్వారా అందిస్తున్న పథకాలను తెలియజేశారు. వాటిలో అమలుకాని వాటిని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నిలదీశారు. అధికారులు వాటిని నమోదుచేసుకుని పరిష్కారం చూపుతామన్నారు. అనంతరం పదోతరగతిలో మండలంలో మొదటి, రెండోస్థానంలో నిలిచిన విద్యార్థులను ఎంపీపీ తోట రవి, తహశీల్దార్ చిరంజీవి, ఎంపీడీవో హరికృష్ణ, వైస్ ఎంపీపీ, అధికారులు శాలువాలు కప్పి పూలమాలతో సత్కరించారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న .. గొప్ప నేత చంద్రబాబు

తుని రూరల్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): నాయీ బ్రాహ్మణులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని నాయి బ్రాహ్మణుల జిల్లా సాధికార సమితి కన్వీనర్ చొప్పళ్ల శ్రీనివాస అన్నారు. శనివారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ దేవాలయాల్లో పని చేసే నాయీ బ్రాహ్మణులకు కనీస వేతనం రూ.20 వేలు నుంచి రూ.25 వేలకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయడం వల్ల యావత్తు నాయి బ్రాహ్మణ సమాజం ముఖ్యమంత్రి చంద్రబాబుకు రుణపడి ఉంటాయన్నారు.

గ్రామదేవతల జాతర మహోత్సవాలు


ప్రత్తిపాడులో పూల గరగల దృశ్యం

ప్రత్తిపాడు, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): మండలంలో పలు గ్రామాల్లో గ్రామ దేవతల జాతర మహోత్సవాలు శనివారం కోలాహలంగా ప్రారంభమయ్యాయి. ప్రత్తిపాడు వేగులమ్మ ఉత్సవాల్లో భాగంగా పందిరి రాట మహోత్సవంతో పాటు పూల గరగల సంబరం నిర్వహించారు. పోతులూరులోని మోదకొండమ్మ జాతరలో భాగంగా పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహించారు. విశాఖపట్నంకు చెందిన ఆర్కెస్ట్రా బృందం నిర్వహించిన కళాప్రదర్శన ఆకట్టుకుంది. అలాగే ధర్మవరం, రాచపల్లి గ్రామాల్లో గంగాలమ్మ, గుబ్బాలమ్మ జాతరలు వైభవంగా నిర్వహించారు. గంగాలమ్మ ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణచేయగా, రాచపల్లి గుబ్బాలమ్మ ఆలయం వద్ద కోలాట ప్రదర్శన నిర్వహించారు.

తుని రైల్వేస్టేషన్లో తనిఖీలు


స్టేషన్ ప్రాంగణంలో తనిఖీలు చేపడుతున్న పోలీసులు

తుని రూరల్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): రైల్వే ఉన్నతాధికారుల ఆదేశాలతో తుని రైల్వేస్టేషన్లో లా అండ్ ఆర్డర్ డీఎస్పీ డి.శ్రీహరిరాజు ఆధ్వర్యంలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తుల బ్యాగులను తనిఖీలు చేసి ఆరా తీశారు. తనిఖీల్లో ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ వెంకటస్వామి, ఎస్ఐ జి.శ్రీనివాసరావు, తునిపట్టణ రూరల్ సీఐలు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.